సాక్షి 24|7

విశాఖ సిటీ

మంగళవారం 2-1-2018

- కొత్త సంవత్సర వేడుకల్లో పలు చోట్ల అశ్లీల నృత్యాలు
- మద్యం మత్తులో చిందులేసిన యువత
- అటువైపు కన్నెత్తి చూడని పోలీసులు



మందు.. చిందు!

-3లో

గ్లాసుల గలగలలు..

డీజేల హోరు.. విచ్చలవిడి నృత్యాల జోరు..

ఫుల్లుగా తాగి వాహనాలపై గాల్లో తేలడాలు.. వెరసి ఆనందం అదుపు తప్పింది.

సంప్రదాయానికి షాకిచ్చి.. పాశ్చాత్యం వికృతంగా నర్తించింది.. కొత్త సంవత్సర వేడుకలను రోతగా మార్చేసింది.

కొత్త సంవత్సర వేడుకల అర్థాన్నే మార్చేసింది..

నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పడమంటే.. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు ఒక చోట చేరడం.. అంతా కలిసి సంతోషంగా భోజనం చేయడం.. సరదాగా ఆటలాడుకోవడం.. కొత్త నిర్ణయాలు తీసుకోవడం.. ఇదీ ఒకప్పటి సంప్రదాయం..

రానురాను అది వికృతరూపం దాల్చింది..

న్యూ ఇయర్ వేడుకంటే.. పూటుగా తాగడం, తినడం.. తూలడం.. ఆడామగా తేడా తెలియకుండా విశృంఖల నృత్యాలు చేయడం.. వాహనాల్లో విచ్చలవిడిగా ఊరేగడమేనన్నట్లు తయారైంది..

ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు అచ్చంగా అదే జరిగింది..

నగరంలోని పలు స్టార్ హోటళ్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విశృంఖలత జడలు విప్పి నాట్యం చేసింది.. తలకెక్కిన మత్తు యువతను చిత్తు చేసింది..

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ట్రాఫిక్ ఆంక్షల పేరుతో పోలీసులు రోడ్లు, కూడళ్లలోనే తిష్ట వేశారు తప్ప.. నాలుగ్గోడల మాటున జరిగిన విచ్చలవిడితనంవైపు కన్నెత్తి చూడలేదు.



నగరంలో జరిగిన ఓ పార్టీలో మద్యం సేవిస్తూ నృత్యాలు చేస్తున్న పురుషులు, మహిళలు

రూ.15 కోట్లు తాగేశారు

- ఏడాది చివరి రోజే రికార్డు అమ్మకాలు
- డిసెంబర్‌లో రూ.61 కోట్ల అదనపు అమ్మకాలు

కొత్త సంవత్సరం ఆరంభంలోనే ఎక్సైజ్ పంట పండింది. అధికారుల అంచనాలకు మించి మద్యం అమ్మకాలు జరిగాయి. ప్రాథమిక అంచనా ప్రకారం డిసెంబర్ 31వ తేదీ ఒక్కరోజే రూ.15 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ నెల లెక్కలు తీసుకుంటే.. గత ఏడాది కంటే రూ.61 కోట్ల అదనపు విక్రయాలు జరిగాయి.

-3లో

అడ్డంగా బుక్కయ్యారు

న్యూ ఇయర్ వేడుకల్లో తాగి వాహనాలు నడపరాదని.. అలా చేస్తే కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేస్తామన్న పోలీసుల హెచ్చరికలు బేఖాతరయ్యాయి. 2017 చివరి రెండు రోజుల్లో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా 250 మంది పోలీసులతో 50 కూడళ్లలో బందోబస్తు ఏర్పాటు చేసినా.. కుర్రకారు దూకుడుకు పగ్గాలు వేయలేకపోయారు. ఫలితంగా వందల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. 30, 31 తేదీల్లో వాహనదారులపై 959 కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. వారిలో సుమారు 431 మందికి సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు.

2 రోజుల్లో **959** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

-5లో



ఆదివారం రాత్రి బీచ్‌రోడ్డులో వాహనదారులకు బ్రీతింగ్ టెస్ట్ చేస్తున్న పోలీసు

ఆలయాలకు కొత్తశోభ



ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని నగరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం ఉదయం నుంచే ప్రజలు సంపత్ వినాయక గుడితో సహా పలు ఆలయాలు సందర్శించి కొత్త సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని కోరుకుంటూ పూజలు చేశారు.

-9లో

వేడుకల వేళ విషాదం

- అక్కిరెడ్డిపాలెంలో రౌడీషీటర్ హత్య
- మందు మైకంలో వివాదమే కారణం

-5లో

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

Main Sponsor by
VAIBHAV JEWELLERS

Supported by
LUCKY shopping mall Visakhapatnam

Powered by
Cell Point

సమర్పిస్తున్నాం

ప్రతి రోజూ ఒక లక్ష నగదు బహుమతి తోపాటు

మరెన్నో కన్సలేషన్ బహుమతులు, చివరి రోజు స్పెషల్ డ్రాలో 2 బైకులు పొందే అదృష్టవంతులు మీ కస్టమర్లే కావచ్చు...

7వ సాక్షి పండుగ సంబరాలు

23 డిసెంబర్ 2017 నుండి 6 జనవరి 2018 వరకు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి మళ్ళీ వచ్చింది.

వైభవ్ జ్యూయలర్స్ వారి సౌజన్యంతో సాక్షి సమర్పిస్తున్న అతిపెద్ద షాపింగ్ ఫెస్టివల్ సాక్షి పండుగ సంబరాలు మీ కోసం 7వ సారి విచ్చేసింది. గత ఆరు సంవత్సరాలుగా ఎంతో మంది లక్షాధికారులు అయ్యారు. అలాగే ఈ సంవత్సరం కూడా షాపింగ్ చేయండి లక్కీడ్రాలో రోజుకు ఒక లక్ష రూపాయల బహుమతి గెలుచుకోండి. అంతేకాక మీరు లక్కీడ్రాలో మరెన్నో బహుమతులు గెలుచుకోవచ్చు. డిసెంబర్ 23 నుండి క్రింది షోరూంలలో షాపింగ్ చేయండి లక్కీడ్రా కూపన్ పొందండి.



Vaishnavi Automobiles
OLIVE TVS



వివరాలకు : వి. గోపీకృష్ణ 9912222796

Co-Sponsors

SRI SRINIVASA YAMAHA | PPAF పద్మపూజిత ఫైనాన్స్ & గ్రూప్ | ANR SHOPPING MALL TEXTILES & JEWELLERY | BOY LONDON Dwarakanagar, Visakhapatnam | bhoomatha | VARUN MOTORS PVT. LTD. AP's No.1 Dealer, We don't Sell. We Advise, MARUTI SUZUKI Way of Life! | SIRI VENKATESWARA Developers Pvt.Ltd. | MANGO HYUNDAI Drive with us... Thrive with us...

Gift Sponsors

TMC Touching Homes Hearts | GAYATRI HOME APPLIANCES Opp. Judge Court, Vizag 98491 33533 | CELKON Mobiles | Radio Partner RED FM 93.5 | GOTHSONS since 1946 | GOTHSONS Shopping Mall for all your Furniture, Home needs & Electronics | WHITE HOUSE FASHION FOR MEN | Anchoring Partner

గమనిక : వైభవ్ జ్యూయలర్స్, లక్కీ షాపింగ్ మాల్, సెల్‌పాయింట్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రకటించిన షోరూములలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్లు పొందండి.

స్వాతిలో ప్లాటు కొనండి... రోజుకి 1 లక్ష గెలుపొందండి
95732 22999
98495 93699
అందరికీ అందుబాటులో
VUDA APPROVED PLOTS FOR SALE
SWATHI PROMOTERS (P) LTD.

888 Mobile Store
Inauguration Offer
మొబైల్ కొనండి 1 లక్ష గెలుపొందండి
Opp. Audi Showroom, New Resapuvanipalem Visakhapatnam. Ph: 95504 09550

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...
గోల్డ్ సన్స్
గోల్డ్ సన్స్‌లో కొనుగోలు చేయండి రోజుకు ఒక లక్ష గెలుపొందండి
2,018
హెడ్ ఆఫీసు : సూర్యాబాగ్, సంపత్ వినాయక గుడి దగ్గర, ఎన్.ఎ.డి.కొత్త రోడ్డు, బాజీ జం., ఎం.వి.పి.కాలనీ, సెక్టార్-3, రైతు బజార్, కంచరపాలెం, వాల్తేరు క్లబ్ ఎదురుగా, సిరిపురం రోడ్డు.

PGKలో షాపింగ్ చేయండి లక్షాధికారి కండి
పిజికె షాపింగ్ మాల్
DISCOUNT చీరలపై UPTO 60%
DISCOUNT రెడీమేడ్స్‌పై UPTO 30%
Ph: 0891-6623409, 98491 37409

BanyanTree FACTORY OUTLET
THE MAGIC PRICE MENSWEAR
DWARAKANAGAR, GREEN PARK ROAD, MADHURAWADA, GOPALAPATNAM, ANAKAPALLI.

VUDA APPROVED PLOTS
సుఖీభవ స్వీట్ హోమ్స్‌లో ప్లాట్స్ కొనండి లక్షాధికారి కండి
SUKHIBHAVA SWEET HOMES PVT. LTD.
Regd. Off : # 47-7-15, 1st Floor, Sri Surya Arcade Nehru Bazar Road, Dwarakanagar, VSP-16
e-mail : mahussain63.sukhibhava@gmail.com
Ph: 0891-2588267,6668267

బిర్యాని తినండి రోజుకి 1 లక్ష గెలుపొందండి
Grand Alphaa Restaurants
Unlimited Biryani 149/-
Old Gajuwaka & Opp. Bhasyam School, NAD Kotha Road, Vizag.
98487 52049 | 98663 32923 | 91777 74777

మావద్ద ఫ్లాట్ కొనండి... లక్షాధికారి కండి
2 BHK, 3 BHK DELUXE FLATS FOR SALE
at Chinnamushidiwada Jn., BRTS Main Road
Work in Progress
- A Gated Community Project
- Landscape Gardens
- Jogging Track
- Children Play Area
- Swimming Pool
- Provisional Store
- GYM
- Guest Rooms
- Multipurpose Hall
- Indoor Games

VRG
D.No.1-105, Chinnamushidiwada, BRTS Main Road Facing, Beside NRI Junior College, VIZAG
Cell: 96763 04444, 96765 04444, 70133 15747
E-mail: enquiry@vrginfra.com

TIRUMALA BATTERY CARE
మావద్ద Inverter, UPS, Battery కొనుగోలు చేయండి లక్షాధికారి కండి
LUMINOUS
7-15-21, Behind 38 Bus Stop, NH-5 Road, Old Gajuwaka, VSP-26.
Ph: 0891- 2766141, Cell: 98660 02549

శ్రీ హనుమాన్‌లో కొనుగోలు చేయండి రోజుకి లక్ష గెలుపొందండి
A Place where you meet taste of food buds
శ్రీ హనుమాన్ బేకరి & చైనీస్ రెస్టారెంట్
స్వీట్స్ & హోమ్ ఫుడ్స్ (A/C)
Plot No. 93, Sector 3, M.V.P. Colony,
Cell: 99631 17788, 88973 67121

TIRUPUR SHOPPING MALL
Vishnu Traders
మావద్ద షాపింగ్ చేయండి రోజుకి 1 లక్ష గెలవండి
Best Quality Reasonable price 10% Discount
Opp. SBI, Dwarakanagar Main Road, Visakhapatnam -530016. Ph: 0891-2509724

Happy Shoppy
Your Happiness is Our Pleasure
A Complete Family Cloth Showroom
Sarees | Ladies Wear | Kids | Gents
షాపింగ్ చెయ్యండి రోజుకి 1 లక్ష గెలుపొందండి
Main Road, New Gajuwaka, Visakhapatnam, Main Road, Anakapalli
9346445898, 0891-2545898

FOR THIS NEW YEAR EVE SET THE TREND WITH OUR JEWELLERY
anahita the fine art jewellery
NEW ARRIVALS
Balaji Nagar, Ph:2741115, 2551232

మా వద్ద షాపింగ్ చేయండి రోజుకు 1 లక్ష గెలవండి
Sree కళామందిర్ వెడ్డింగ్ మాల్
శారీస్ | డ్రెస్ మెటీరియల్స్ | చుడీదార్
శ్రీమహల్ థియేటర్ ఎదురుగా, గాజువాక.

STBL PROJECTS LIMITED
Opp: Karnataka Bank, Sankaramatam Rd, Vizag
Cont: 9000484944, 9949141166, 9959222569
www.stbl.in

నేటి డ్రా

వేదిక : వైభవ్ జ్యూయలర్స్, గాజువాక
సమయం : సా॥ గం॥ 4.30 ని॥లకు

‘సంపత్ వినాయగర్’లో ప్రత్యేక పూజలు




సంపత్ వినాయకునికి పూజలు చేస్తున్న సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆశీల్‌మెట్టలోని సంపత్ వినాయగర్ ఆలయం భక్తులతో పోటెత్తింది. అర్చకులు మోహన్‌స్వామి ఆధ్వర్యంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు స్వామిని దర్శించుకున్నారు. స్వామికి విశిష్ట హారతిచ్చారు.

ప్రత్యేక అలంకరణలో భక్తులకు స్వామి దర్శనమిచ్చారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి జ్యోతిమాధవి పర్యవేక్షణలో నిర్వాహకులు ప్రసాద వితరణ చేశారు. బీజేపీ నాయకుడు సుబ్బిరామిరెడ్డి, బీజేపీ నగరాధ్యక్షుడు నాగేంద్ర, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, సిబ్బంది గోవిందరెడ్డి, సూర్యానారాయణ, వ్యవస్థాపక ధర్మకర్త టి.ఎస్.రాజేశ్వరన్, వాసంతి దంపతులు, పి.ఎ.డి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మందు.. చిందు..



పెదవాల్తేరు (విశాఖతూర్పు): నూతన సంవత్సర వేడుకలు మన సంస్కృతి, సంప్రదాయం కాదని చెబుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నగరంలోని పలు స్టార్‌హోటళ్లు, ఇతర ప్రాంతాలలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు శృతి మించాయన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఆంగ్ల సంవత్సరాది వేడుకల్లో కుర్రకారు రెచ్చిపోయారు. నగరంలోని పలు స్టార్ హోటళ్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో అమ్మాయిలు, అబ్బాయిలనే తేడా లేకుండా చిందు, మందు సేవించి ఇష్టానుసారం డ్యాన్సులతో హోరెత్తించారని సమాచారం. అందాల పోటీలు జరిగితే ఊరుకునేది లేదని రోడ్డెక్కే ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు కొత్త సంవత్సర వేడుకల్లో పలు చోట్ల కురచ దుస్తులతో అశ్లీల నృత్యప్రదర్శనలు జరిగినా పట్టించుకోలేదు. ఎంవీపీ కాలనీలో సాక్షాత్తూ మంత్రి గంటా శ్రీనివాసరావు కార్యాలయానికి కూతవేటు దూరంలోనే జరిగిన వేడుకల్లో అమ్మాయిలు, అబ్బాయిలు శృతి మించి రెచ్చిపోయారంటే ఇతర ప్రాంతాల్లో పార్టీల గురించి ఇక చెప్పనవసరం లేదు.

ఎన్ని సంఘటనలు జరుగుతున్నా...

ఇటు నగరంలోను, అటు జిల్లాలోను మహిళలపై నేరాలు నానాటికి పెరిగిపోతున్నాయి. అయినా నూతన సంవత్సర వేడుకలలో అమ్మాయిలు, అబ్బాయిలు శృతి మించి ప్రవర్తిస్తున్నా డిసెంబర్ 31 రాత్రి ఇదంతా మామూలే అన్నట్టు లైట్ తీసుకుంటున్నారు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే లైంగిక దాడులు పెరిగిపోతుంటే కొత్త సంవత్సర వేడుకల్లో అసభ్య నృత్యాలకు ఎలా అనుమతించారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఎంవీపీ సీఐ మహేష్ మౌనం

ఎంవీపీ కాలనీలోని కొత్త రైతు బజార్, డబుల్ రోడ్డులోని మంత్రి గంటా శ్రీనివాసరావు కార్యాలయానికి సమీపంలో రెండు ఈవెంట్ సంస్థల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. డబుల్ రోడ్డులో జరిగిన ఈవెంట్‌లో మద్యం మత్తులో యువతులు చిందులు వేయడం తీవ్ర దుమారం రేపింది. చాలా కురచ దుస్తులతో యువకుల మధ్య పబ్లిగ్గా డ్యాన్సులు వేశారని సమాచారం. ఈ సమయంలోనే అటుగా వచ్చిన ఎంవీపీ పోలీస్‌స్టేషన్ సీఐ మళ్ల మహేష్ రోడ్డుపైనే కాసేపు తిరిగారు తప్ప... అసలు లోపల ఏం జరుగుతుందో చూసే ప్రయత్నం చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా ఈవెంట్ ఆర్గనైజర్లు పోలీసులు, ఎక్సైజ్ పోలీసులకు ముందుగానే ప్రసన్నం చేసుకోవడం వల్లే వాటివైపు పోలీసులు కన్నెత్తి చూడడం లేదని అంటున్నారు. అసాంఘిక కార్యకలాపాలు నివారించాల్సిన పోలీసులు, పోలీస్ బాసులు అటువైపు దృష్టి సారించకపోవడం గమనార్హం.

ఎస్‌ఐ శ్రీనివాస్ ఓవర్‌యాక్షన్

మరోవైపు బీచ్ రోడ్డులో ఓ ఎస్సై ఓవర్‌యాక్షన్ చేయడం విమర్శలకు తావిచ్చింది. పార్కు హోటల్ సమీపంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుందామని వచ్చిన వారిపై ఎస్సై శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించారని పలువురు ఆరోపించారు. ఇటువైపు ఎందుకు వచ్చారంటూ సదరు ఎస్‌ఐ రుసరుసలాడడంతో వచ్చిన వారంతా నిరాశగా ఇంటిముఖం పట్టడం కనిపించింది. సాధారణంగా నగరంలో వేడుకలు అనగానే అందరికీ బీచ్‌రోడ్డే గుర్తొస్తుంది. కానీ ఎస్సై శ్రీనివాస్ కారణంగా చాలామంది అటు వెళ్లడానికే జంకారు. అసభ్య నృత్యాలు అడ్డుకోలేని పోలీసులు తగుదునమ్మా అంటూ రోడ్లపై సరదాగా తిరిగేవారిని అడ్డుకోవడంపై విమర్శలు వినిపించాయి.

జనారణ్యంలో జింకలు



పరుగులు తీస్తున్న జింక

విశాలాక్షినగర్ జంక్షన్ సమీపంలో సంచారం



విద్యుత్ వెలుగులో మరో జింక

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు): విశాలాక్షినగర్ సీతకొండను ఆనుకొని ఉన్న జోడుగుళ్ల పాలెం సీవేజ్ మురికి నీటి శుద్ధి ప్లాంట్ సమీపంలో మూడు జింకలు సోమవారం రాత్రి సంచరించాయి. ఇక్కడ రోడ్డుపై ఉన్న విద్యుత్ దీపాల వెలుగులోకి వచ్చి ప్లాస్టిక్ చెత్త కాగితాలు తింటున్నాయి. ఇవి నీటి కోసం చాలా ఆరాటపడుతున్నాయని, అటవీ శాఖ కొండలపై కనీసం నీటి కుండీలైనా ఏర్పాటు చేయకపోవడం వల్లే జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. కొండను ఆనుకొని ఉన్న ఇళ్లలోకి చొరబడి నీళ్ల తాగి తిరిగి వెళ్లిపోవడం ఇక్కడ మామూలేనని కాలనీవాసులు చెప్పారు. ఇప్పటికైనా ఫారెస్టు శాఖ సీతకొండను ఆనుకొని ఉన్న జంతువులకు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని జంతుప్రియులు కోరుతున్నారు.

రూ.15 కోట్లు తాగేశారు..

- మస్తుగా కిక్కిచ్చిన మందుబాబులు
- భారీగా ‘ఫస్ట్’ వేడుకల మందు ఖరీదు
- గత డిసెంబర్ రికార్డు బద్దలు
- రూ.61 కోట్లు అధికం



నగరంలోని ఓ దుకాణంలో మద్యం సేవిస్తున్న మందుబాబు

సాక్షి, విశాఖపట్నం: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని మందుబాబులు పూటుగా సేవించారు. కోట్ల రూపాయల మద్యాన్ని మంచినీళ్లలా గటగటలాడించేశారు. ఎక్సైజ్ అధికారులకే కిక్కిచ్చేలా తాగేశారు. న్యూ ఇయర్ వేడుకల కోసం నాలుగైదు రోజుల ముందు నుంచే వీరు ‘మందు’ జాగ్రత్తలు తీసుకున్నారు. స్నేహితులు, సన్నిహితులతో కలిసి మజా చేశారు. గత ఏడాది డిసెంబర్ నెల రికార్డును బద్దలు కొట్టేశారు. ఈ ఏడాది కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లాలోనూ, నగరంలోనూ డిసెంబర్ 31, జనవరి ఒకటి తేదీల్లో రోజువారీ అమ్మకాలకంటే రూ.15 కోట్లకు పైగా అదనంగా మద్యం విక్రయాలు జరిగినట్టు అంచనా వేస్తున్నారు. ఎక్సైజ్ అధికారుల అంచనాలకు భిన్నంగా ఈ లిక్కర్ అమ్మకాలు సాగాయి.

జిల్లావ్యాప్తంగా 401 మద్యం షాపులున్నాయి. వీటిలో నగరంలో 154 దుకాణాలు, 14 స్టార్‌హోటళ్లు, 114 బార్లు ఉన్నాయి. నగరంలో లిక్కర్ అమ్మకాలనే చూసుకుంటే రోజుకు సాధారణ రోజుల్లో 2500 నుంచి 3000 వరకు మద్యం కేసులు, 1500 కేసుల బీర్లు అమ్ముడవుతాయి. కానీ కొత్త సంవత్సర వేడుకలకు మూడు నాలుగు రెట్లు అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. జనవరి ఒకటి ఆంగ్ల సంవత్సరమైనందున కొత్త సంవత్సర వేడుకలపై ప్రభుత్వం ఒకింత ఆంక్షలు విధించడంతో ఈ ఏడాది డిసెంబర్ ఆఖరు సందర్భంగా లిక్కర్ అమ్మకాలు తగ్గుతాయని ఎక్సైజ్ అధికారులు భావించారు. అయితే వారి అంచనాలను తల్లకిందులు చేస్తూ మద్యంతో పాటు బీర్లను విపరీతంగా సేవించి ఔరా.. అనిపించారు.

రూ.61 కోట్లు అధిక విక్రయాలు

గత ఏడాది 2016 డిసెంబర్ నెలలో జిల్లావ్యాప్తంగా 2,57,263 కేసుల మద్యం, లక్షా 45 వేల 695 కేసుల బీరు అమ్ముడుపోయింది. వీటి ద్వారా ఎక్సైజ్‌శాఖకు రూ.115.74 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది (2017) డిసెంబర్ నెల మొత్తమ్మీద 3,26,469 కేసుల మద్యం, లక్షా 80 వేల 60 కేసుల బీరు విక్రయాలు జరిగాయి. వీటి అమ్మకాలతో రూ.176.44 కోట్ల రాబడి వచ్చింది. అంటే గత ఏడాదికంటే రూ.61 కోట్లు అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయన్నమాట!

గాజువాక టాప్

విశాఖపట్నం, గాజువాక, అనకాపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ల పరిధిలో 17 సర్కిల్ స్టేషన్లున్నాయి. డిసెంబరులో వీటిలో అన్నిటికంటే ఎక్కువగా గాజువాక సర్కిల్ పరిధిలో 36,202 కేసుల మద్యం విక్రయించారు. అంతేకాదు.. బీరుల్లోనూ గాజువాకే అగ్రస్థానంలో నిలిచింది. అక్కడ జిల్లాలోకెల్లా అత్యధికంగా 22,768 కేసుల బీరు అమ్ముడయింది. 2,417 మద్యం, 2,327 కేసుల బీర్ల అమ్మకాలతో జిల్లాలోకెల్లా చింతపల్లి సర్కిల్ దిగువ స్థానంలో నిలిచింది.

విశాఖ సిటీ | మంగళవారం | జనవరి | 2 | 2018
సాక్షి

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సావిత్రీబాయి పూలే పోస్టర్ విడుదల

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు):

సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆదివారం రాత్రి నగరంలో ఒక హోటల్‌లో జరిగిన కార్యక్రమంతో మంత్రి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 3వ తేదీన దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించనున్నారు. ఏయూ ఎస్‌ఎస్‌ఎస్ భవన్‌లో వర్సిటీ పరిశోధకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో లేబర్ కమిషనర్ వరహాల రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, పరిశోధకులు పితాని ప్రసాద్, శ్యామ్ సుందర్, చదువలు ఆశాకిరణ్, వై.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో క్రీడాపోటీలు

విశాఖ స్పోర్ట్స్:

జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో, మండల కేంద్రాల్లో క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. ఈనెల 2 నుంచి బాల బాలికలకు పలు క్రీడాంశాల్లో గ్రామస్థాయిలో పోటీలు పెట్టి, అనంతరం మండల స్థాయిలో నిర్వహిస్తారు.

మండల స్థాయిలో విజేతలకు ఈనెల 11న బహుమతులందచేయనున్నారు. గ్రామస్థాయిలో 2న వాలీబాల్, 3న కబడ్డీ, 4న ఖోఖో, 5న అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తారు. మండల స్థాయిలో 6న కబడ్డీ, 7న 5కె రన్ (నర్సీపట్నంలో), 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి చివరి రోజైన 11న బహుమతులందించనున్నారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో ఈ పోటీలు జరగనున్నాయి.

నిరవధిక దీక్ష తాత్కాలిక వాయిదా

పాడేరు:

మన్యంలోని వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న 95 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి చేపట్టవలసిన నిరవధిక నిరాహార దీక్షను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ల సంఘ డివిజన్ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు తెలిపారు. ఐటీడీఏ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 13వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మరో 5 రోజుల వ్యవధిలో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ కాకుంటే తమ ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఈ నెల 2న వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమశాఖ ఉన్నతాధికారుల్ని విజయవాడలో కలిసి తదుపరి తమ భవిష్యత్ కార్యాచరణ చేపడతామని, అంత వరకూ ఐటీడీఏ ముందు రిలేదీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఏజెన్సీలోని వైద్య ఆరోగ్య సేవల కల్పన దృష్ట్యా కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లకు ఏడాదికాల పరిమితితో విధుల్లోకి తీసుకునేందుకు ఐటీడీఏ పీఓ, ఏడీఎంహెచ్ఓ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నగరంలో నేడు

- ఉదయం 11 గంటలకు పౌరగ్రంథాలయంలో జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల కరపత్రం ఆవిష్కరణ
- 9 గంటలకు మద్దిపాలెం రామచంద్ర మిషన్ కార్యాలయంలో జ్ఞానయోగంపై శిక్షణ
- 10 గంటలకు లాసన్స్‌బే కాలనీలోని ఆయుష్మాన్‌భవ క్లినిక్‌లో ఆయుర్వేద వైద్యంలో శిక్షణ

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,650
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	28,100
వెండి కిలో ధర	41,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	370.00
విజయనగరం	374.00
శ్రీకాకుళం	374.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





2 కంట్రీస్ : జ్యోతి: విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00, 2.30, 6.15,9.30, వీమ్యాక్స్ స్క్రీన్–3,11.00, 2.30, 6.30, 9.30, శ్రీరామా : విశాఖపట్నం 2552445, 11.00, 2.45, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

ప్రాజెక్ట్ జెడ్ : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562 480, 11.00, 2.30, 6.30, 9.15,

ఒక్క క్షణం : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00, కామేశ్వరి : మద్దిల పాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, మ్యాక్స్ స్క్రీన్–1,11.00, 2.30, 6.15, 9.45,

Hello(అఖిల్) : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 1.45, 5.45, 9.00, శ్రీవెంకటేశ్వర : విశాఖపట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

Tiger (zinda Hai) : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00,రమాదేవి: విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30, 3.00, 6.45, 10.00, ,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

MCA : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1 (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45, 2.00, 5.35. 8.40,జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, కిన్నెర : మద్దిల పాలెం: 6525600, 11.00, 2.30, 6.15,9.45, మ్యాక్స్ స్క్రీన్–2,11.00, 2.30, 6.15, 9.45, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30, చిత్రాలయ ఐనాక్స్, వరుణ్, సీఎంఆర్,

లచ్చి : వెంకటేశ్వర : ఫోన్: 2565566, 11.00, 2.30, 6.15, 9.30,

జవాన్ : పరమేశ్వరి : కంచరపాలెం 10.30, 1.45, 5.40, 8.45.

ఉన్నది ఒకటే జిందగీ : శరత్ విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45,

రాజా ది గ్రేట్ : శ్రీకాంతి : 11.00, 2.45, 6.15, 9.30.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

- సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
- వసంతోత్సవం – ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
- **మంగళవారం ప్రత్యేక సేవ :** అష్టదళపాదపద్మారాధన

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

- ఉ.06.30 గుడ్ మార్నింగ్
- ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
- ఉ.08.30 న్యూస్ ఫీచర్
- ఉ.09.00 రీజనల్ న్యూస్
- ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
- ఉ.10.00 సాక్షి న్యూస్
- ఉ.10.30 న్యూస్ ఫీచర్
- మ.02.30 న్యూస్ ఫీచర్
- సా.04.30 మార్గం
- సా.05.00 స్పీడ్ న్యూస్
- సా.05.30 ఉర్దూ న్యూస్
- రా.07.30 పొలిటికల్ కారిడార్
- రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
- రా.09.00 న్యూస్ 360
- రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
- రా.10.30 స్క్రీన్ ప్లే
- రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
- ఉ.09.30 యువత
- మ.12.00 లక్ష్మీకళ్యాణం
- మ.03.00 స్వయంకృషి
- సా.06.00 నిన్నే ప్రేమిస్తా
- రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
- ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
- ఉ.10.45 ద అవెంజర్స్
- మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
- సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
- రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
- ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
- ఉ.11.52 300
- సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
- సా.05.46 వార్ డాగ్స్
- రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
- ఉ.06.27 చైనీస్ జోడియాక్
- ఉ.08.45 బేబీస్ డే ఔట్
- సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
- రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
- రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
- ఉ.09.00 ఆహా
- మ.12.00 పెళ్లిసందడి
- మ.03.00 గౌరవం
- సా.06.00 చూడాలనివుంది
- రా.09.00 రంగం



జీ సినిమా
- ఉ.04.45 మౌసమ్
- ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
- మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
- మ.02.45 బర్సాత్
- సా.05.43 వెల్కమ్

మద్యం మత్తులో దారుణం

- నూతన సంవత్సర వేడుకల్లో ఘర్షణ
- రౌడీషీటర్‌పై ఏడుగురు యువకుల దాడి
- తీవ్ర గాయాలు కావడంతో కేజీహెచ్‌లో మృతి
- అక్కిరెడ్డిపాలెంలోని పోలిపల్లెమ్మ అమ్మవారి దేవాలయం సమీపంలో దుర్ఘటన


అపస్మారక స్థితిలో షేక్ కుమార్


షేక్ కుమార్ (ఫైల్ ఫొటో)


షేక్ కుమార్ తలపై దాడికి వాడిన రాయి


రహీమ్‌ను విచారిస్తున్న గాజువాక సీఐ ఇమ్మానుయేల్ రాజు


సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

అక్కిరెడ్డిపాలెం(గాజువాక): నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు జరిపిన దాడిలో ఒక రౌడీ షీటర్ తీవ్ర గాయాలతో మృతిచెందాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతుండగా 65వ వార్డు అక్కిరెడ్డిపాలెంలోని డెయిరీ గోడ పక్కనున్న పోలిపల్లెమ్మ అమ్మవారి దేవాలయం వద్ద అర్ధరాత్రి భయానక వాతావరణం చోటు చేసుకుంది.

ఆలయం వద్ద షేక్ కుమార్ (24), ఎస్.కె.రహీమ్‌లు మద్యం సేవిస్తున్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన కొందరు యువకులు మద్యం సేవించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెబుతూ వీధుల్లో బైక్‌లపై తిరుగుతున్నారు. ఆ సమయంలో వీరితో షేక్ కుమార్, రహీమ్‌లకు గొడవ జరిగింది. ఏడుగురు యువకులతో వీరిద్దరూ ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో షేక్ కుమార్ తలపై యువకులు బండరాయితో మోదడంతో తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. రహీమ్‌కు గాయాలయ్యాయి. జరుగుతున్న ఘర్షణతో పక్కనే ఉన్న నివాసాల వారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. చాలా సేపటి వరకు క్షతగాత్రునికి సాయం అందలేదు. కొందరు 108కు, 100కు ఫోన్లు చేసినా ఫోన్లు డెడ్ అయ్యాయని తెలిపారు. సమాచారం అందుకున్న క్షతగాత్రుని బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆటోలో చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం వేకువజామున 4 గంటల సమయంలో కుమార్ మృతిచెందాడు. రహీమ్ చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రహీమ్‌ను గాజువాక సీఐ విచారించి సమాచారాన్ని సేకరించారు.

మృతుడు రౌడీ షీటర్

మృతుడు షేక్ కుమార్ (24)పై గాజువాక స్టేషన్‌లో ఇటీవలే రౌడీ షీట్ తెరిచామని పోలీసులు తెలిపారు. కంచరపాలెం, మల్కాపురం, న్యూపోర్టు, గాజువాక పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు నేరాలకు పాల్పడడంతో కుమార్‌పై కేసులు నమోదయ్యాయి. ఇటీవల కుమార్‌పై హత్యాయత్నం చేసినట్లు కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది.

ఘర్షణకు ముందు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

యువకులతో ఘర్షణకు ముందు బీహెచ్‌పీవీ వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు షేక్ కుమార్‌పై కేసు నమోదయింది. అనంతరం అతని వద్ద ఉన్న ద్విచక్రవాహనం కూడా స్వాధీనం చేసుకున్నారు. మృతునికి తల్లి, సోదరుడు ఉన్నారని పోలీసులు తెలిపారు. వివాదాస్పదుడైన షేక్ కుమార్ విచ్చలవిడి జీవితానికి అలవాటు పడి కుటుంబానికి దూరంగా గడుపుతున్నాడు. దాడికి పాల్పడిన యువకులతో కుమార్‌కు గతంలో గొడవలు జరిగి ఉంటాయని స్థానికులు, పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అక్కిరెడ్డిపాలెం నుంచి కొద్దిరోజుల క్రితమే ఇతని కుటుంబం చిట్టినాయుడుకాలనీకు తరలినట్లు సమాచారం. అయినా కుమార్ అక్కిరెడ్డిపాలెంలోనే తన కార్యకలాపాలు సాగిస్తుంటాడని స్థానికులు తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతానికి గాజువాక ఏసీపీ రామ్మోహన్‌రావు, సీఐ ఇమ్మానుయేల్ రాజు, ఎస్ఐ మన్మథరావు సోమవారం ఉదయం చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. స్థానికుల నుంచి సమాచారం సేకరించారు. పలువురు యువకులను విచారించారు. క్లూస్ టీంను, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. చివరకు గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు కుమార్‌పై దాడికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. దాడి జరిగిన వెంటనే యువకులు అరకు పారిపోయినట్లు సమాచారం. నిందితులు వెంటనే లొంగిపోవాలని, లేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని వారి కుటుంబ సభ్యులను పోలీసులు హెచ్చరించినట్లు సమాచారం.

మందుబాబులపై పోలీసుల కొరడా

- నగరంలో 31న రాత్రి 638 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- గడిచిన రెండు రోజుల్లో 959 మందిపై కేసుల నమోదు

విశాఖ క్రైం: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై నగర పోలీసులు కొరడా ఝుళిపించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తుతో పాటు నిఘా పెట్టిన పోలీసులు బృందాలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించారు. ఆదివారం రాత్రి 8 గంటల నుంచి ఉదయం 5 వరకు 50 కూడళ్లలో 250 మంది పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 638 మంది వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నట్లు నిర్ధారించి కేసులు నమోదు చేశారు. వారి వాహనాలు సీజ్ చేశారు. అదేవిధంగా శనివారం రాత్రి 35 కూడళ్లలో నిర్వహించిన తనిఖీల్లో 321 మంది మందుబాబులు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. వారి వాహనాలు సీజ్ చేశారు. మొత్తంగా గడిచిన రెండు రోజుల్లో 959 మందిపై కేసులు నమోదుచేసి వారి వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నగర సీపీ యోగానంద్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ కె.ప్రభాకర్ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులతోపాటు లా అండ్ ఆర్డర్, క్రైం పోలీసులు ఐదుగురేసి చొప్పున బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ కె.ప్రభాకర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలోని ఆశీలుమెట్ట, సిరిపురం, పాండురంగాపురం, రేడియోస్టేషన్, హార్బర్, వుడా పార్కు, బీచ్‌రోడ్డులో వైఎస్ఆర్ విగ్రహం, చినవాల్తేరు, జగదాంబ జంక్షన్, కలెక్టరేట్ జంక్షన్, డాల్ఫిన్ జంక్షన్, రైల్వే స్టేషన్ ఏరియా, దొండపర్తి, డైమాండ్ పార్కు, అక్కయ్యపాలెం, పెదవాల్తేరు, ఎంవీపీకాలనీ, ఐసీఐసీఐ జంక్షన్ హనుమంతువాక, వెంకోజీపాలెం, వన్‌టౌన్ తదితర ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనాల సైలెన్సర్లు మార్చి శబ్ద కాలుష్యానికి కారణమైన వారిపై కూడా కేసులు నమోదు చేశామని తెలిపారు. అనంతరం 420 మంది మందుబాబులతోపాటు ఐదుగురు మైనర్ డ్రైవర్లకు నగర పోలీస్ కమిషనరేట్‌లో ఏసీపీ కె.ప్రభాకర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపేతే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అవగహన సదస్సులో ఈస్టు – 1 సర్కిల్ సీఐ సీహెచ్.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.


కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఏసీపీ కె.ప్రభాకర్

విద్యుదాఘాతంతో యువకుడి మృతి


మృతుడు సిద్ధూ (ఫైల్ ఫొటో)

అగనంపూడి(గాజువాక): బైక్ మెకానిక్, సర్వీసింగ్ సెంటర్‌లో మెకానిక్‌గా పనిచేస్తున్న యువకుడు విద్యుత్ షాక్‌కు గురై సోమవారం ఉదయం మృతి చెందాడు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పార్వతీపురం ప్రాంతానికి చెందిన ఎం.సిద్ధూ (25) కూర్మన్నపాలెం సమీపంలోని ఆలిండియా రేడియో స్టేషన్‌కు ఎదురుగా ఉన్న బైక్ మరమ్మతు, సర్వీసింగ్ సెంటర్‌లో మెకానిక్‌గా మూడు మాసాల క్రితం చేరాడు. తనకు అక్క తప్ప ఎవరూ లేరని షెడ్ యజమానికి చెప్పి సెలవు రోజుల్లో కూడా ఇంటికి వెళ్లకుండా కార్యాలయం వద్దే ఉండిపోయేవాడు. ఆదివారం రాత్రి కూడా అలాగే ఉండిపోయిన సిద్ధూకి విద్యుత్ వైర్లు తగలడంతో షాక్‌కు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న సిద్ధూను స్థానికులు గుర్తించి అగనంపూడి ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

ఎన్ఏడీ జంక్షన్(విశాఖ పశ్చిమ): ఎన్ఏడీ జంక్షన్ సమీప సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద స్కూటీని కారు ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కరాసా నుంచి వస్తున్న కారు ఎన్ఏడీ నుంచి కరాసా వైపు స్కూటర్‌పై వెళ్తున్న విద్యార్థులను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో కాజుల వెకంట సాయి పవన్‌కుమార్‌కు చిన్నపాటి గాయాలయ్యాయి. రోణంకి చైతన్యసాయికు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని మర్రిపాలెం సురక్ష ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరు దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో చదువుతున్నారని తెలిసింది. ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి


వసంతరావు మృతదేహం

మర్రిపాలెం(విశాఖ ఉత్తర): భవనం మీద నుంచి కింద పడి ఓ భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. ప్రమాద స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం... మర్రిపాలెం 104 ప్రాంతం బాపూజీనగర్‌లో ఓ బహుళ అంతస్తుల భవనం నిర్మాణంలో ఉంది. సోమవారం సాయంత్రం 4–30 గంటల సమయంలో ఐదో అంతస్తులో పనులు జరుగుతుండగా భవన నిర్మాణ కార్మికుడు వసంతరావు(50) జారిపడ్డాడు. ఈ ప్రమాదంలో వసంతరావు తీవ్రంగా గాయపడడంతో క్షణాల వ్యవధిలో ప్రాణాలు కోల్పోయాడు. అయితే కార్మికుడు మృతి చెందిన విషయం భవన నిర్మాణదారుడు గోప్యంగా ఉంచారు. తోటి కార్మికులు వాగ్వాదానికి దిగడంతో విషయం బయటపడింది. భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు భవనం వద్దకు చేరుకుని పరిశీలించారు. జాగ్రత్తలు పాటించకపోవడంతో ప్రమాదం జరిగిందని తోటి కార్మికులు ఆరోపించారు. నిబంధనలు అతిక్రమించి భవనం నిర్మాణం జరుగుతోందని స్థానికులు తెలియజేశారు. మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భార్య, ఇద్దరు కుమార్తెలతో సీతమ్మధార వెలమభవనం సమీపంలో వసంతరావు నివసిస్తున్నాడు.

క్రీడా కుటుంబం

ఫ్యామిలీలో అందరూ క్రీడాకారులే....


శిక్షణ పొందుతున్న చిన్నారులు



తల్లిదండ్రులతో నలుగురు పిల్లలు

సీతంపేట(విశాఖ ఉత్తర):

తాత, తండ్రి ఆశయమైన అంతర్జాతీయ స్థాయి పతకాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు చిన్నారులు. విజయవాడకు చెందిన ఎం.డి.అఫ్జల్ ఖాన్ మంచి జిమ్నాస్టిక్ క్రీడాకారుడు. కానీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. తండ్రి ఆశయ సాధనకు అతని కొడుకు ఎం.డి.ఖలీద్ ఆలీఖాన్ మంచి క్రీడాకారుడు కావాలని తపించాడు. వెయిట్‌లిఫ్టర్‌గా రాష్ట్ర స్థాయి పోటీలకే పరిమితం అయ్యాడు. తన తండ్రి ఆశయ సాధన కోసం అతనిలో కసి పెరిగింది. తండ్రి సాధించలేని అంతర్జాతీయ గుర్తింపు తన పిల్లలకు సాధించిపెట్టాలని నిర్ణయించాడు. ఖలీద్‌ఖాన్ తన నలుగురు పిల్లలకు విశాఖలోని సాయ్ అకాడమీలో బాక్సింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నాడు. పాఠశాల స్థాయి నుంచి నలుగురు పిల్లలు బాక్సర్లుగా రాణిస్తున్నరు. వీరంతా రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో మెరవాలని అహర్నిశలు శ్రమిస్తు , మరోపక్క మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో చదువుతున్నారు.

విజయవాడలో ఒక ప్రైవేటు బ్యాంకులోఉద్యోగం చేస్తున్న ఖలీద్‌ఆలీఖాన్ ఉద్యోగరీత్యా విజయవాడలో ఉంటూ భార్య ఆయేషా బేగం, నలుగురు పిల్లలను బాక్సింగ్‌లో మెరుగైన శిక్షణ కోసం అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వద్ద నివాసం ఉంచాడు. నలుగిరిలో ఇద్దరు మగపిల్లలు వజహత్ ఆలీ(16) లియాక్వత్ ఆలీ(13), ఇద్దరు ఆడపిల్లలు రిఫత్ ఆరా ఆలీ(14), సానియా నిఖత్ (12)లు పోర్టు స్టేడియంలో సాయ్ అకాడమీలో కోచ్ ఐ.వెంకటేశ్వరరావు వద్ద బాక్సింగ్ శిక్షణ పొందుతున్నారు.

పతకాల పంట...


బాక్సింగ్‌లో రాణిస్తున్నపిల్లలు వరుసగా ఎడమ నుంచి వజహత్ ఆలీ, లియాక్వత్ ఆలీ, రిఫత్ ఆరా ఆలీ, సానియా నిఖత్

ఖలీద్‌ఆలీ నలుగురు పిల్లల్లో పెద్ద కుమారుడు వజహత్ ఆలీ గ్వాలియర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. పంజాబ్‌లో రెండు సార్లు, ఢిల్లీలో ఒకసారి జరిగినపోటీల్లో పాల్గొన్నాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించాడు. పెద్ద కుమార్తె రిఫత్ ఆలీ 44–46 కేజీల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించింది. రెండోకుమారుడు లియాక్వత్ ఆలీ48–50 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించగా, చిన్న కుమార్తె సానియా నిఖత్ కాంస్య పతకం సాధించాడు. పెద్ద కుమారుడు ఏవీఎన్ కళాశాలలో ఇంటర్ చదువుతుండగా, మిగిలిన ముగ్గురు పిల్లలు మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో 10,9, 8 తరగతులు చదువుతున్నారు.

దాతల ప్రోత్సాహం కావాలి...

మా స్తోమతకు మించి నలుగురి పిల్లలకు బాక్సింగ్‌లో శిక్షణ ఇప్పిస్తున్నాను. ఎన్నో ఒడిదుడుకుల కోర్చి సొంత వాళ్లకీ, సొంత ఊరికి, భర్తకు దూరంగా ఉంటూ , పిల్లలకు ఎప్పడికప్పుడు లక్ష్యాన్ని గుర్తుచేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నా. దాతలు ముందుకు వచ్చి సాయం అందిస్తే దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదుగుతారు.

–ఆయేషా బేగం, తల్లి.

పాఠశాలకు కీర్తి...

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు మా పాఠశాలలో చదువుతున్నారు. ముగ్గురూ రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించి పాఠశాల కీర్తిని పెంచారు. ఉదయం 5 గంటలకు లెగిచి 7.30 గంటల వరకు పోర్టు స్టేడియంలో శిక్షణ పొంది, తర్వాత స్కూల్‌కు వస్తారు. కేవలం, ఆటకే పరిమితం కాకుండా చదవులో కూడా బాగా రాణిస్తున్నారు.

– వై.కృష్ణ, హెచ్‌ఎం, జీవీఎంసీహైస్కూల్, మధురానగర్

4 నుంచి స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

సాక్షి, విశాఖపట్నం: ప్రపంచ వ్యాప్తం గా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష.. ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు.. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా.. ఏ రంగంలో అవకాశాలు అందుకోవా లన్నా... కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా.. ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగలగడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇంగ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు సాక్షి ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న సాక్షి ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. సాక్షి ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా.. స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్చా రణ, మాట్లాడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామర్‌పైనా అవగాహన కల్గిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీరియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

కోర్సు కాలపరిమితి : జనవరి 4వ తేదీ నుంచి ఒక నెల కోర్సు
కోర్సు ఫీజు : రూ. 3,500
సమయం: సాయంత్రం: 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు

శిక్షణ తరగతులు, రిజిస్ట్రేషన్ స్థలం
సాక్షి కార్యాలయలం, డోర్ నెం.49-5-9,
లలితానగర్, అక్కయ్యపాలెం, దాలిరాజు సూపర్ మార్కెట్ పక్కన విశాఖపట్నం
ఆసక్తి కలిగిన అభ్యర్థులు: 96662 83534,
9603533300, 0891 2715202
ఉదయం : 10 నుంచి సాయంత్రం 6 గంటల్లోపు సంప్రదించగలరు.
లేదా ఇ-మెయిల్ : sakshiedge@gmail.com
అనే మెయిల్‌కు మీ వివరాలు పంపగలరు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు


ఈపీడీసీఎల్ సీఎండీ దొర దంపతులు

సింహాచలం(పెందుర్తి): శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్.వై.దొర, బెంగళూరు కేపీసీఎల్ ఎండీ జి.కుమార్ నాయక్, ముంబై , న్యూఢిల్లీ నేషనల్ కారిడార్ సీఈవో ఆల్‌కేష్ కుమార్ శర్మ, అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు స్వామిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. వీరంతా కప్పస్తంభానికి మొక్కుకుని అంతరాలయంలో అష్టోత్తరంపూజ నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహించారు.

ఏయూతో వచామా వర్సిటీ ఎంవోయూ


ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు వర్సిటీల ప్రతినిధులు

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఇథియోపియాకు చెందిన వచామా విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం సాయంత్రం ఏయూ ఏయూసెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, వచామా వర్సిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ అదాని హైలీలు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇథియోపియా దేశం శరవేగంగా అభివృద్ధి సాధిస్తోందన్నారు. ఇథియోపియా విశ్వవిద్యాలయాలకు అవసరమైన మేధో సహకారాన్ని అందిస్తామన్నారు. వచామా వర్సిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ అదాది హైలీ మాట్లాడుతూ తమ దేశ విద్యార్థులకు అవసరమైన ఉన్నత విద్య, పరిశోధన పరమైన సహకారం తోడ్పాటును అందించాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, వచామా వర్సిటీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎర్గోగీ, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు ప్రసంగించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య డి.సూర్యప్రకాశ రావు, పి.ఎస్ అవధాని, ఎం.ప్రమీల దేవి, డీన్‌లు కె.నిరంజన్, పి.హరి ప్రకాష్, చల్లా రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌ధారణపై ప్రచారం


ప్రచారానికి సిద్ధమైన ధర్మేంద్ర

మల్కాపురం (గాజువాక) : సామాజిక సేవతో ఓ యువకుడు ముందుకు సాగుతున్నాడు.హెల్మెట్ ధరించకపోవడం వలన కలిగే నష్టాలను తెలిపేందుకు సరికొత్త మార్గాన్ని ఎంచుకుని ఆ దశగా పయనమయ్యాడు. 46వ వార్డు శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన ధర్మేంద్ర ఓ ప్రైవేట్ సంస్థలో చిరుద్యోగి. ఇటీవల రోడ్డుప్రమాదాలు జరిగిన సంఘటల్లో హెల్మెట్ ధరించకపోవడమే మృతికి కారణాల ను తెలుసుకుని ఈ ప్రచారానికి సోమవారం శ్రీకారం చుట్టాడు. ద్విచక్ర వాహనంపై హైద రాబాద్ వరకు ప్రయాణిస్తానని, ముఖ్య మైన కూడళ్లలో ప్రచారం చేస్తానని ధర్మేంద్ర తెలిపాడు.

హామీ నెరవేర్చకుంటే ఉద్యమమే

ఆరో రోజుకు చేరిన మత్స్యకారుల రిలే దీక్షలు


జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మత్స్యకారులు

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని తక్షణం నెరవేర్చాలని మత్స్యకారుల సంఘాలు డిమాండ్ చేశాయి. జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. జబ్బర్‌తోటకు చెందిన ఉమ్మడి మహేష్, గరికిన అనిల్ దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. పూడిమడక నుంచి మత్స్యకారులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మత్స్యకార మహిళలు, మత్స్యకార సంఘాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్యప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులకు ఎస్టీ జాబితాలో చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మత్స్యకారులపై చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మూగి శ్రీరామూర్తి, మాజీ కార్పొరేటర్ బి.నీలకంఠం, విశాఖ కోస్టల్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బర్రి కొండబాబు, , వాసుపల్లి కృష్ణారావు, అర్జాల రమణ, ఏపీ మోషీన్స్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ ఆసోసియేషన్ ప్రెసిడెంట్ పీసీ అప్పారావు, మాజీ కోమర అప్పలరాజు, తెప్పల శాంతరామ్, బడే నర్సింగరావు, బుద్దా నీలకంఠం, తాతారావు, ఎం.ఎస్.రావు, లండ ప్రకాష్, దాసరి గణపతి, ,డి.కొండ బాబు, , మూగి సూర్యానారాయణ, తెడ్డు శంకర్, , పరిమెళ్ల వాసు పాల్గొన్నారు.



ఫలితాలు ఘనం.. వసతులు కనం..

మెరికల్లాంటి విద్యార్థులు.. ఏటా ట్రిపుల్ ఐటీలో సీట్ల సాధనలో ముందుంటున్నారు.. మరోవైపు ప్రతిభ అవార్డులు పొందుతున్న ఘనత పాఠశాల సొంతం.. కానీ విద్యార్థులకు మౌలిక వసతులైనా సమకూర్చలేకపోతున్నారు. తరగతి గదులు కూడా లేక వరండాల్లో, చెట్టు నీడన కూర్చుని చదువుకుంటున్నారు. పోనీ అదేదో మారుమూల పల్లె అనుకుందాం అంటే స్మార్ట్‌సిటీలో.. అదీ సాక్షాత్తూ మానవ వనరుల అభివృద్ధి (విద్యా) శాఖామంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పాఠశాల. ఇదీ భీమిలి మండలంలోని లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్ దుస్థితి.

తగరపువలస: భీమిలి మండలం లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్‌లో కనీస వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో 334 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో తెలుగు మీడియం 211, ఇంగ్లిష్ మీడియం 123 మంది. వీరికి పది తరగతి గదులు అవసరం .. కానీ ఉన్నవి ఆరే. అందులో ఒకటి కార్యాలయ అవసరాలకు, మరోగదిలో కంప్యూటర్, డిజిటల్ పరికరాలు ఉంచడంతో మిగిలినవి నాలుగే గదులు. ఉన్న తరగతి గదులకు కూడా సరైన కిటికీలు లేవు.



వరండాలోనే తరగతుల నిర్వహణ

కమ్మలపాకలు, చెట్లనీడే గతి

మిగిలిన తరగతులను చెట్లనీడలో, వరండాలు, కమ్మలపాకలో నిర్వహిస్తున్నారు. ఇంకా అత్యవసర సమయంలో కంప్యూటర్, డిజిటల్ గదిలోనే విద్యార్థులకు బోధన చేస్తున్నారు. చుట్టూ వ్యవసాయ భూములు కావడంతో వర్షాకాలం, చలికాలంలో వరండాలో కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారు విద్యార్థులు. వసతుల లేమితో సతమతం అవుతున్నా ఉపాధ్యాయుల స్ఫూర్తితో విద్యార్థులు ఫలితాల సాధనలో మాత్రం ముందుంటున్నారు.



కమ్మలపాకలో విద్యార్థుల చదువులు

న్యాయస్థానంలో వివాదం

గతంలో లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్ పంచాయతీ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ప్రాథమిక పాఠశాలలో నడిచేది. వ్యవసాయ భూముల మధ్య ఉన్న కోనేటిని పూడ్చి ముందుగా ఒక గది నిర్మించారు. తరువాత మరో ఐదు గదులను నిర్మించి హైస్కూల్‌ను ఇక్కడకు పంపించారు. కోనేటిని పూడ్చేయడంతో దీనికింద సాగయ్యే 15 ఎకరాల పొలం మెట్టభూమిగా మారడంతో పాటు రైతులు కొంత భూమిని కోల్పోయారు. దీంతో వీరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో న్యాయం వీరి పక్షాన నిలిచింది. ప్రస్తుతం రైతుల తరపున ఇంజక్షన్ ఆర్డర్ ఉండటంతో వారికి న్యాయం జరిగే వరకు పాఠశాలకు అదనంగా గదులు నిర్మించే అవకాశం లేదని గ్రామస్తులు అంటున్నారు.

టీడీపీ అన్యాయం చేస్తోంది



కోనేరును కాంగ్రెస్ హయాంలో కప్పివేసినా పంచాయతీలో మాత్రం టీడీపీ అధికారంలో ఉంది. కోనేటి నుంచి సాగు నీటి కాలువ ఆనవాళ్లు కూడా ఉన్నాయి. కోనేటి కింద సాగయ్యే భూముల్లో ఎక్కువ భాగం శెట్టిబలిజలవే. తమకు అన్యాయం జరిగినా విద్యార్థులకు న్యాయం చేయాలనుకుని ఇంజక్షన్ ఆర్డర్ రద్దు చేసుకుందామన్నా ఇప్పటికీ ప్రభుత్వ పథకాలు మాకు అందకుండా చేస్తున్నారు. వ్యవసాయ భూమి కూడా కోల్పోయాం. పాఠశాలకు మా పూర్వీకులు పేర్లు పెడతామని, స్కూల్ కమిటీలలో ప్రాధాన్యం ఇస్తామని మోసం చేశారు.

– **కుప్ప అప్పలనాయుడు**, రైతు


రైతుల సమస్యలు పరిష్కరించాలి



ముందుగా రైతుల సమస్యలు పరిష్కరించి పాఠశాలకు అదనపు గదులు నిర్మించాలి. వరండాల్లో ఉంటున్న ఫర్నిచర్‌కు రక్షణ లేకుండా పోయింది. విద్యాభివృద్ధికి అధికారులు సహకరించాలి.

– **మొకర సూర్యకాంతం**, ఎంపీటీసీ సభ్యురాలు

మంత్రి దృష్టికి తీసుకువెళ్లాను



లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్‌లో అదనపు గదుల నిర్మాణంలో చొరవ చూపాలని మంత్రి గంటా శ్రీనివాసరావు దృష్టికి చాలాసార్లు తీసుకువెళ్లాను. రైతులతో సమస్యల కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమే.

– **కె.జోగినాయుడు**, సర్పంచ్,లక్ష్మీపురం

నేటి నుంచి జన్మభూమి గ్రామ సభలు

ఆనందపురం : మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి గ్రామ సభలు జరగనున్నాయని ఎంపీడీవో బి.అరుణశ్రీ తెలిపారు. తహసీల్దారు, ఎంపీడీవో, ఈవోఆర్డీల ఆధ్వర్యంలో మూడు బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. 2న బోని, పెద్దిపాలెం, ముకుందపురంలో, 3న చందక, వేములవలస, శిర్లపాలెం, 4న పాలవలస, లొడగలవానిపాలెం, గిడిజాల, 5న గొట్టిపల్లి, రామవరం, శొంఠ్యాం 6న గంభీరం, గండిగుండం, బంటుబిల్లి కళ్లాలు 7న మామిడిలోవ, తర్లువాడ, కణమాం 8న కోలవానిపాలెం, కుసులువాడ, పందలపాక 9న పేకేరు, ఆనందపురం, భీమన్నదొరపాలెం, 10న ముచ్చర్ల, వెల్లంకి పంచాయతీలలో గ్రామ సభలు జరగనున్నాయని తెలిపారు.

హిందీ పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు 5

తగరపువలస: దక్షిణ భారతదేశ హిందీ ప్రచార సభ నిర్వహించే పరీక్షల్లో నాలుగు పరీక్షలకు రూ.10 అపరాధ రుసుముతో ఈ నెల 5 వరకు ఫీజులు చెల్లించవచ్చు. పరిచయ్‌కు అపరాధ రుసుము లేకుండా, ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్రభాష, ప్రవేశికలకు ఫీజు చెల్లించవచ్చని ఆదర్శప్రేమీ మండలి భీమిలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్. కృష్ణారావు తెలిపారు. హయ్యర్ పరీక్షలకు గడువు ముగిసిందన్నారు. వివరాలకు 8985647419లో సంప్రదించాలని కోరారు.

బీచ్‌లో సందర్శకుల సందడి



బీచ్‌లో సేదతీరుతున్న ప్రజలు

భీమునిపట్నం: భీమిలి తీరంలో సోమవారం సందడి నెలకొంది. నూతన సంవత్సరం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఉదయం తొమ్మిది గంటల నుంచే చాలా మంది బీచ్‌కు రావడం మొదలు పెట్టారు. 11గంటలకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అలల తీవ్రత తక్కువగా ఉండడంతో అందరు సరదాగా నీటిలో ఎక్కువసేపు గడిపారు. చిరు వ్యాపారాలు బాగా జరిగాయి.

లక్ష్మీపురంలో పూరిల్లు దగ్ధం



బాధితులకు బియ్యం, కిరాణా సరుకులు అందిస్తున్న పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ రమణ

తగరపువలస: భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీకి చెందిన కాళ్ల సన్యాసికి చెందిన పూరిల్లు సోమవారం ఉదయం షార్ట్‌సర్క్యూట్ కారణంగా కాలిపోయింది. సన్యాసి దంపతులు కూలిపనులకు వెళ్లిపోయిన తర్వాత ఈ ప్రమాదం జరిగింది. చిట్టివలస అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది. బాధిత కుటుంబానికి మజ్జివలస పీఏసీఎస్ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కేవీ రమణ తక్షణ సాయంగా 20 కిలోల బియ్యం, కిరాణా వస్తువులు అందించారు.

తైక్వాండో విజేతలకు అభినందనలు



తైక్వాండో క్రీడాకారులను అభినందిస్తున్న నాయకులు

మధురవాడ: తైక్వాండోలో మధురవాడ ప్రాంతానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం శిల్పారామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. ఆనంద్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకుడు ఆనందరావు మాట్లాడుతూ 2017లో ఈ ప్రాంతానికి చెందిన 10 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారన్నారు .రాష్ట్ర స్థాయి పోటీలకు 25 మంది, జిల్లా స్థాయి పోటీలకు 35 మంది ఎంపికయ్యారని వివరించారు.స్థానిక నాయకులు పిళ్లా నరసింగరావు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు భారతి ,సంజయ్ ,బాబూరావు పాల్గొన్నారు.

కార్పెంటర్ల సమస్యలు పట్టని ప్రభుత్వం



చిట్టివలసలో సమావేశమైన విశ్వకర్మ కార్పెంటర్ల సంక్షేమ సేవా సంఘం

తగరపువలస: తమ సామాజికవర్గానికి సంక్షేమ భవనం కేటాయించాలని మంత్రి గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ వరకు దరఖాస్తులు పెట్టుకున్నా స్పందించలేదని స్థానిక విశ్వకర్మ కార్పెంటర్ల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు జగుపల్లి వెంకటరమణ అన్నారు. సోమవారం భీమిలి రోడ్‌లోని చిట్టివలస కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమిలిలో వందల ఎకరాల ప్రభుత్వభూమి కబ్జాలకు గురవుతుందన్నారు. అన్ని సామాజికవర్గాలకు ఎంతోకొంత వరాలు కురిపించే ప్రజాప్రతినిధులు, అధికారులు కార్పెంటర్లకు మాత్రం మొండిచేయి చూపిస్తున్నారని ఆరోపించారు. పాలకపక్షంలో తమకు ప్రతినిధులు ఎవరూ లేని కారణంగా తమను ఓట్లకు మాత్రం వినియోగించుకుని ప్రభుత్వపథకాల విషయంలో దూరంగా పెడుతున్నారని వాపోయారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు గిడిజాల రమేష్, కార్యదర్శి ముసినాడ రమేష్, సహాయ కార్యదర్శి తమ్మిన అప్పారావు, కోశాధికారి కనిమెల్ల శ్రీను, సహాయ కోశాధికారి బందరు శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

పద్మనాభం: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఈ నెల ఆరు నుంచి నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ వద్ద నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులకు మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఏపీ ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర కన్వీనర్ దేవరపల్లి గణేష్ మాదిగ పిలుపు నిచ్చారు. పద్మనాభం జిల్లా పరిషత్ బంగ్లా వద్ద సోమవారం శిక్షణ తరగతుల గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. గణేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగలు ఆత్మ గౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మాఆర్పీఎస్ భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సంబంగి పరదేశినాయుడు, ఆనందపురం మండల అధ్యక్షుడు గడితి అప్పలనారాయణ, పద్మనాభం మండల అధ్యక్షుడు సత్యాల అప్పారావు, కింతాడ దేముడు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

FOR SALE

■ అశోక్ లైలాండ్ 4921 ట్రైయిలర్లు 2008/2009 మోడల్స్ గల వాహనములు 40 పీట్ ట్రాలీలతో అమ్మకమునకు కలవు. సంప్ర।। ✆ 9705554979. [B-595833]

Education

TUTIONS

■ SUNRISE ENGG. TUITIONS for BE, B.Tech All Branches. All Universities. Result Guarantee Teaching. Home Tuitions also Available. Contact: 77025 75106, 0891-6695502. [V- 739]

Services

BUSINESS OFFER

■ KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-2571223. [V- 9732]

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1529]

■ SVR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. ఫోన్ :- 92461 47017/ 81868 72238 [V- 5433]

■ బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■ బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జెస్. సంప్ర: 8790624566 [C-884000]

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

WEIGHT LOSS

■ 5వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-15092]

XEROX

■ న్యూయర్ స్పెషల్ ఆఫర్ : A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ఫోన్ : 98666 81666. [V- 5439]

PEST CONTROL

■ Hari Pest Control చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, నల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వ బడును. PH: 90100 01239, 90002 53382. [V- 617877]

Real Estate

PLOT FOR SALE

■ పెందుర్తి వద్ద అందరికీ అందుబాటు ధరలలో ప్లాట్స్ అమ్మకం కలదు. పంచాయతీ VUDA ప్లాట్స్ కూడా అమ్మకం. ✆ 91602 30227, 78934 14548 [V- 2012]

WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్ర।। 7060155247, 8449459755 [G-607]

FLAT FOR FOR SALE

■ 2 BHK 1025 sft 3rd Floor Flat. Gitam College Main Road Yandada, Car Parking, Lift. For Sale Cont : 80999 20300. [V- 688813]

■ Dabagardens 2 BHK Flat 960 sft 10 yrs old. 100% Vastu, E/F Lift, Cupboards, Car Park @ opp : Hirawats @ 40L. Ph : 90007 96797 / 99896 81808 [V- 6156]

HOUSE FOR SALE

■ Individual G+1 House in 267 sq.yds, 2 Road Corner, West Gate, North Entrance, 2 BRTS Roads. 2 Cars Park @ Gopalapatnam, (Vuda) Balaji Gardens (1.80 cr) ✆ 98851 80930 [V- 5440]

SITE FOR SALE

■ భోగాపురం ఎయిర్‌పోర్ట్ హైవేకుఆనుకుని మరియు బీచ్ రిసార్ట్స్‌లో ఉడావెంచర్ గజం: 8000/- విజయనగరంలో 4000/- (లోన్ సదుపాయంతో) C: 7997911911, 7799334841 [S- 614919]

Wanted

■ పార్ట్/ఫుల్‌టైం వర్క్ స్టూడెంట్స్, జాబ్ హోల్డర్స్, హౌస్ వైఫ్స్ & రిటైర్డ్ పర్సన్స్ 18 సం।।+అందరూ అర్హులే. P/T 8000+, F/T 18000+ సంపాదించుకునే అవకాశం. సంప్ర ।। 86888 81523 [V- 617868]

■ S.C, S.T, B.C, మైనార్టి నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 73827 66511 [V- 6162]

■ గాజువాక, గోపాలపట్నం, జగదాంబలో ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. జీతం : 10,000, వయస్సు :-18 నుండి 37. ✆ 96184 89173, 96034 63555. [V- 302]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydeలలో పనిచేయుటకు సూ।।వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ।।వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ।।వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో।।ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■ Medical Coding Med lines provides Training with 100% Placement guidance in just 45 days. Contact: 6646606, 98664 44667. www.medlines.in [V- 627]

■ Job Vacancies: Customer care Executives are required for a high potencial Org in Vizag. Min 3 Yrs any Job Exp. M/F retds are eligible. Income & Other benefits will be decided after selections. For Interviews call Hari Babu ✆ 97015 62489 [V- 1524]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ।।వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ।।వైజర్స్-52, ట్రాలి సూ।।వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ।।వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డీవీ సూర్యారావుకు గణపతి శాస్త్రి పురస్కారం



డి.వి.సూర్యారావుకు గణపతి శాస్త్రి పురస్కారం అందజేస్తున్న ప్రజాస్పందన అధ్యక్షుడు సి.ఎస్.రావు తదితరులు

సీతంపేట (విశాఖ ఉత్తరం): గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు కళాప్రపూర్ణ చర్ల గణపతిశాస్త్రి తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. అర్ష విజ్ఞాన పరిషత్, విశాఖ సారస్వత వేదిక సంయుక్తంగా గణపతిశాస్త్రి 110వ జయంత్యుత్సవ సభను సోమవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రజాస్పందన అధ్యక్షుడు సి.ఎస్.రావు మాట్లాడుతూ తెలుగు, సంస్కృత, ఆంగ్ల, హిందీ భాషల్లో, సంగీత జ్ఞానంలో గణపతి శాస్త్రి నిష్ణాతులని కొనియాడారు. గాంధీతత్వాన్ని ఆకట్టుకొని ఆరచణలో పెట్టిన స్వాతంత్ర్య సమరయోధుడిగా ఎందరికో మార్గదర్శిగా నిలిచారన్నారు. ఇటువంటి మహనీయుని గొప్పతనాన్ని భావితరాలకు తెలియజెప్పాలన్నారు. గణపతి శాస్త్రి కుమార్తె చర్ల మృదులకుమారి రచించిన పరివర్తన కథావాహిని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త డి.వి.సూర్యారావుకు కళాప్రపూర్ణ గణపతి శాస్త్రి పురస్కారం అందజేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయరాలు పత్రి ఆంతర్వేదికి చర్ల సుశీల పురస్కారం ప్రదానం చేశారు. సాహితీ విశ్లేషకుడు మంగు శివరామప్రసాద్ పుస్తక సమీక్ష జరిపారు. అనంతరం భాగవత పద్య పఠనంలో విజేతలకు బహుమతులు అందజేశారు.

విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలి

అనకాపల్లి టౌన్: కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విభజన చట్టంలో ఉన్న విధంగా విశాఖకు రైల్వేజోన్, ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయంను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి 20 కంపెనీలు రావలసి ఉన్నప్పటికీ ఒక కంపెనీ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. విదేశాల ఆర్థిక సాయంతో రాష్ట్రానికి 12 ప్రాజెక్టులు వస్తాయని చెప్పిన ప్రభుత్వం అటుగా చర్యలు తీసుకోలేదన్నారు. పెరిగిన నిత్యావసర సరకుల ధరలు కేంద్ర ప్రభుత్వమే భరించాలని పేర్కొన్నారు. 2011-12 సంవత్సరాల్లో పోలవరం ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్లు అవసరం ఉండగా ఇప్పుడు రూ.58 వేలకోట్లకు పెరిగిందని చెప్పారు. 2020 నాటికి పోలవరం పనులను పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

పాడేరు పరిసరాల్లో నా పేరు మీనాక్షి

షూటింగ్ సందడి

పాడేరు రూరల్ : పాడేరు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ సందడి నెలకొంది. ఈ టీవిలో ప్రసారమవుతున్న 'నా పేరు మీనాక్షి' సీరియల్ షూటింగ్‌ను సోమవారం పాడేరు మండలం అమ్మవారి పాదాలు సమీపంలో కాఫీ తోటలు, హుకుంపేట మండలం మత్స్యగుండంలో హీరో, హీరోయిన్‌లపై పలు సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ సీరియల్‌కు జై దర్శకత్వం వహిస్తుండగా క్రిష్, మీనాక్షి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సీరియల్‌ను ఆర్కా మీడియా నిర్మిస్తోంది. నాలుగు రోజులు పాటు మన్యంలోని పలు ప్రాంతాల్లో సన్నివేశాలు చిత్రీకరిస్తామని సీరియల్ నిర్మాణ వర్గాలు తెలిపాయి.



మత్స్యగుండంలో హీరోయిన్‌పై సీన్‌ను చిత్రీకరిస్తున్న దృశ్యం

నూతన శోభ


న్యూ ఇయర్ డే వేళ క్యూ కట్టిన భక్తులు



అలంకారరూపుడు పోర్టు వెంకటేశ్వరస్వామి


ఈస్ట్‌పాయింట్ కాలనీలో సాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ):

నగరంలోని వివిధ ఆలయాలు కిటకిటలాడాయి. న్యూ ఇయర్ కావడంతో భక్తులు ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాల వద్ద బారులుతీరి కనిపించారు. పాతనగరంలోని పలు ఆలయాలకు పోటెత్తారు. కంచరవీధి ఎంబర్‌మన్నార్ (వేంకటేశ్వరస్వామి) ఆలయం, ఉడ్‌యార్డ్ వీధి శ్రీ ఆదిశక్తి నాగదేవి ఆలయం, పురాతన భీమేశ్వరాలయం, జిల్లాపరిషత్ వద్దనున్న శ్రీ కృష్ణ చైతన్య మఠం, లక్ష్మీటాకీసు కూడలిలోని స్వయంభూ ఆంజనేయ స్వామి ఆలయాలలో ఆదివారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ మండపాలలో శాంతి హోమాలు చేపట్టారు. తెల్లవారు జామునుంచి భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు. పలువురు దేవాతా మూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. పాతనగరం లక్ష్మీటాకీసు కూడలిలోని స్వయంభూ ఆంజనేయ స్వామి ఆలయ అధ్యక్షులు, సంఘసేవకుడు ఇల్లరాజు నేతృత్వంలో స్వామికి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు సింధూర పూజలు, ఆకు పూజ, ప్రత్యేక అర్చనలు చేపట్టారు. స్వామిని నిమ్మకాయలు, చిట్టిగారెలు, వివిధ పూలమాలలతో అందంగా అలంకరించారు. హిందూ దేవాలయాలతో పాటు పాతనగరంలోని కొండగుడి, ఆంధ్రబాప్టిస్ట్ చర్చి, టౌన్‌కొత్తరోడ్డులోని లండన్‌మిషన్ మెమోరియల్ చర్చి, జగదాంబ కూడలిలోని ట్రినిటీ లూథరిన్ చర్చి, సెయింట్ ఆంథోని చర్చి, భక్తులతో నిండిపోయాయి. క్రైస్తవులు మూడు విడతలుగా చర్చిల్లో ప్రార్థనలు చేశారు.


శ్రీ కృష్ణ చైతన్య మఠం


లక్ష్మీటాకీసు కూడలిలో స్వయంభూ ఆంజనేయ స్వామి

లూథరన్ చర్చిలో...

ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): ఎంవీపీ కాలనీ సెక్టార్–2లోని ఇమ్మానియేల్ లూథరన్ చర్చిలో సోమవారం సంవత్సరాది ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీస్తు గీతాల ఆలపనతో పాటు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ కె.సాల్మన్ చక్రవర్తి కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ చైర్మన్ డాక్టర్ డి.కృపారావు, అడిషనల్ పాస్టర్ జి.డేవిడ్‌రాజు, కోశాధికారి డి.జ్ఞానరాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆరాధనలో పాల్గొన్న లూథరన్ చర్చి సభ్యులు

ఏడాదంతా మంచే జరగాలి..



సత్సంగ్‌లో పాల్గొన్న భక్తులు (ఇన్‌సెట్) భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రేమ్‌జీ

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): గడచిన ఏడాదంతా మంచిగానే జరిగింది. 2018 ఏడాదంతా మంచే జరగాలని సంత్ నిరంకరి మిషన్ అధ్యక్షుడు మిరిపురి ప్రేమ్‌జీ ఆకాంక్షించారు. సంత్ నిరంకరి మిషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం అక్కయ్యపాలెంలో విశాల సత్సంగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అభిలషించారు. మరెన్నో విశాల సత్సంగాలు జరుపుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ హరదేవ్ మహరాజ్ చెప్పిన బోధనాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రేమ్‌జీ, పి.వి.రావు, రత్నాకర్, సత్యనారాయణరాజు, గద్దిపిల్లి రాము, గణేష్, రుషికొండ అప్పారావుతో పాటు వడ్డాది, చోడవరం, బోని తదితర ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యారు.

హ్యాపీ న్యూ ఇయర్ సార్..



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ సృజన, వుడా వీసీ బసంత్‌కుమార్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు):

నూతన సంవత్సర శభాకాంక్షలతో కలెక్టరేట్ కిటకిటలాడింది. కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా ఉన్నాతాధికారులాంత కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టర్‌కు విష్ చేసిన వారిలో వుడా వీసీ బసంత్ కుమార్, జేసీ సృజన, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, డీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయిశ్రీనివాస్, జేసీ–2 సిరి, డీటీవో వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

హస్తకళ ... భళా


చీరలు చూస్తున్న మహిళలు

మద్దిలపాలెం (విశాఖ తూర్పు): అందరి మదిని దోచే పోచంపల్లి, మంగళగిరి చీరలు.. ఆకట్టుకునే కొండపల్లి బొమ్మలు, అబ్బురపరిచే జైపూర్ గాజులు, హస్తకళ మేళాలో దర్శనమిస్తున్నాయి. చేతివత్తుల వారి పనితీరుకు అద్దం పడుతున్నాయి. సంస్కృతీ ,సంప్రదాయాలను కాపాడడంతోపాటు నాణ్యతకు పెద్దపీట వేస్తున్నాయి. హైదరాబాద్‌కు చెందిన కళాభారతి సంస్థ ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ టీటీడీ కల్యాణమండపంలో చేనేత, హస్తకళా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈప్రదర్శన ఈనెల 12వతేదీ వరకు కొనసాగనుంది. పోచంపల్లి, మంగళగిరి చీరలు, డ్రెస్ మెటీరియల్స్, బెడ్‌షీట్స్ ,కళంకరి ,ఖాదీ వస్త్రాలు, వరంగల్ టవల్స్, హైదరాబాద్ ఎంబ్రాయిడరీ చీరలు, గద్వాల్ చీరాల డ్రెస్ మెటీరియల్స్, తమిళనాడు , చిట్టినాడు చీరలు, కాశ్మీర్ షాల్స్, శారీస్‌లు ప్రదర్శనలలో విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కొండపల్లి గన్నాక బొమ్మలు, హైదరాబాద్‌కు చెందిన మంచి ముత్యాలు, ఖాదీగ్రామోద్యోగ్, ఆయుర్వేద ఔషధాలు ,లెదర్ పెయింటింగ్స్ ,జైపూర్ గాజులు తదితర వస్తువులు అందుబాటు ధరలలో ఉంచారు. ఈకార్యక్రమంలో కళాభారతి సంస్థ ప్రతినిధి సత్యనారాయణ తెలిపారు.


జైపూర్ గాజుల స్టాల్


ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు



కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్ర
ఎమ్మెల్యేలు నారాయణస్వామి



ప్రజా సంకల్ప యాత్ర



అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
తులు నింపాలనే లక్ష్యం
ం.

లు



తో ఎంపీ విజయసాయిరెడ్డి,
, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

- **ఎదురుచూపు**



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

- **నవశకం**



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

- **ఆత్మీయ స్పర్శ**



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

- **నేనున్నా..**



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

అరకుకు మరో అద్దాల కోచ్

- కిరండూల్ పాసింజర్‌కు రెండో విస్టాడోమ్
- ఫిబ్రవరిలో పట్టాలెక్కే అవకాశం



కోచ్ లోపలి భాగం

సాక్షి, విశాఖపట్నం: విస్టాడోమ్ (అద్దాల కోచ్) త్వరలోనే విశాఖలో అడుగు పెట్టనుంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఫిబ్రవరిలో పట్టాలెక్కనుంది. విశాఖ–అరకు మధ్య కిరండూల్ పాసింజరుకు రెండు విస్టాడోమ్ కోచ్‌లను జతచేసి పంపాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. ఇందులో మొదటి కోచ్‌ను గత ఏప్రిల్‌లో అప్పటి రైల్వేమంత్రి సురేష్‌ప్రభు దిల్లీ నుంచి ప్రారంభించారు. ఆ తర్వాత రెండు నెలలకే రెండో అద్దాల కోచ్ వస్తుందని ప్రకటించారు. కానీ ఆ కోచ్‌ను గోవా ప్రభుత్వం పర్యాటక అవసరాల కోసం తన్ను కు పోయిందన్న ప్రచారం జరిగింది. దీంతో మరో కోచ్‌ను రూపొందించడానికి సమయం పట్టింది. చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో విస్టాడోమ్ కోచ్ నిర్మాణం జరుగుతోంది. దాదాపు దీని నిర్మాణం పూర్తయింది. వాస్తవానికి ఈ కోచ్ ఈ నెలలోనే విశాఖ రావాల్సి ఉన్నా సాంకేతిక కారణాల వల్ల ఫిబ్రవరిలో పంపడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని రైల్వే ఉన్నతస్థాయి వర్గాలు 'సాక్షి'కి చెప్పాయి.

మంచి ఆదరణ: అద్దాల రైలుకు పర్యాటకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ కోచ్ నిర్మాణానికి సుమారు రూ. 3.50 కోట్లు వెచ్చించారు. 40 సీట్ల సామర్థ్యం ఉన్న ఏసీ కోచ్‌కు విశాలమైన అద్దాలు,360డిగ్రీలూ తిరిగేలా సీట్లను అమర్చారు.



చెన్నైలో ఐసీఎఫ్‌లో సిద్ధంగా ఉన్న విస్టాడోమ్ కోచ్

ర్యాంకు పదిలమేనా..?

- స్వచ్ఛ సర్వేక్షణ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం
- 4 నుంచి దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ
- ఈ నెలలోనే విశాఖకు కేంద్రబృందం
- పౌరుల ఫీడ్‌బ్యాక్ కీలకం



నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హోర్డింగులు

విశాఖసిటీ: స్వచ్ఛ సర్వేక్షణ్ కౌంట్‌డౌన్ మొదలైంది. జనవరి 4 నుంచి కేంద్రం నియమించిన సర్వేక్షణ్ బృందం దేశవ్యాప్తంగా నగరాల్లో ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించనుంది. ఇప్పటి వరకూ యాప్‌లు, ఇతర చర్యల్లో విశాఖ నగరం అథమంగా ఉంది. దీంతో రాబోయే రోజుల్లో చేపట్టబోయే చర్యలపైనే నగర ర్యాంకింగ్ భవిత ఆధారపడి ఉంది.

అదే.. ఆందోళనకరం

నగరంలో ఉండే మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఓడీఎఫ్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నగరాలను ఎంపిక చేస్తుంది. తొలి ఏడాదైన 2016లో ఐదో స్థానంలో నిలిచిన విశాఖ 2017లో మరింత స్ఫూర్తితో మూడో స్థానానికి చేరుకుంది. ఈ ఏడాది మాత్రం టాప్ 5లో చోటు దక్కే అవకాశాలు తక్కువగా ఉన్నాయనే ఆందోళన కార్పొరేషన్ అధికారుల్లో గుబులు రేపుతోంది. ప్రజల్లో స్పందన తక్కువగా ఉండటం, అవగాహనరాహిత్యమే ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఇప్పటికే దీనిపై ప్రచారం సాగిస్తున్నా జీవీఎంసీ ఆశించిన మేర ఫలితాలు సాధించలేకపోతోంది.



వేరు చేసిన తడి పొడి చెత్త సేకరిస్తున్న సిబ్బంది

ఇవీ ప్రశ్నలు

కేంద్ర బృందం నగరంలో వారం రోజులు పర్యటించి నగరంలో తమకు నచ్చిన సుమారు వెయ్యి మందిని ప్రశ్నించి ఫీడ్ బ్యాక్ తీసుకుంటుంది. ఇందులో వచ్చే 1800 మార్కులే కీలకం. ఆ ప్రశ్నలివి..

- 1. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరం పోటీ పడుతున్న విషయం మీకు తెలుసా?
- 2. గతంతో పోలిస్తే మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా?
- 3. ఈ సంవత్సరం ప్రధాన కూడళ్లలో, మార్కెట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త కుండీలు వినియోగిస్తున్నారా?
- 4. మీ ఇంటి నుంచి తడి పొడి చెత్త వేరు చేస్తున్న విధానం మీకు సంతృప్తినిస్తోందా?
- 5. ఈ ఏడాది మరుగుదొడ్లు, మూత్రశాలలు అధికంగా నిర్మించడం వల్ల బహిరంగ మలమూత్ర విసర్జన అరికట్టారని మీరు భావిస్తున్నారా?
- 6. గతంతో పోలిస్తే ప్రజా, సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రంగా అందుబాటులో ఉన్నాయా?
- ఈ ప్రశ్నలకు ప్రజల నుంచి వచ్చే సమాధానాలను బట్టి ర్యాంకుపై నిర్ణయానికి వస్తారు.

ఈ నెలలోనే పర్యటన

మార్చిలో అవార్డులు ప్రకటించనున్న నేపథ్యంలో సర్వేక్షణ్ అంకం తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో సర్వేక్షణ్ బృందం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన నగరాల్లో జనవరి 4 నుంచి పర్యటించనుంది. జనవరి 4 నుంచి 8వ తేదీ వరకు ఫీడ్‌బ్యాక్ సేకరించే మొదటిజాబితాలోని 447 నగరాల్లో విశాఖ లేదు. దీంతో రెండో జాబితాలో కచ్చితంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అంటే నెలాఖరులోపు నగరంలో బృందం పర్యటించనుంది.

మూడో స్థానం నిలబడుతుందా.?

ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్న నగరాన్ని ఈ ఏడాది మొదటి రెండు స్థానాల్లో నిలబెట్టాలని జీవీఎంసీ యంత్రాంగం శ్రమిస్తోంది. ఈసారి ప్రజల్నే కీలక భాగస్వాములు కావడంతో మూడోస్థానం నిలబెట్టుకోగలమా అని ఆందోళన చెందుతున్నాయి కార్పొరేషన్ వర్గాలు. ప్రజలు చైతన్యవంతులైతేనే ఇది సాధ్యమని భావిస్తున్నారు.

కాస్త మెరుగుపడితేనే..

ప్రస్తుతం సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో నగరం 11వ స్థానంలో ఉంది. బహిరంగ మల మూత్ర విసర్జన రహిత నగరం (ఓడీఎఫ్), కమ్యూనికేషన్, తడిపొడి చెత్త వేరు చెయ్యడం, పారిశుద్ధ్యం మొదలైన అంశాల్లో 8వ స్థానంలో ఉంది. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ విషయంలో వెనుకంజలో ఉంది. యాప్‌ను 50,245 మంది డౌన్‌లోడ్ చేసుకున్నా.. 3వేల మంది మాత్రమే చురుగ్గా వినియోగిస్తున్నారు. ఈ కారణాల వల్ల చిన్న నగరాలతో పోల్చి చూస్తే.. విశాఖకు మార్కులు తక్కువగా ఉన్నాయి. మరోవైపు కార్పొరేషన్ అధికారులు సైతం కొన్ని జోన్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యాప్‌లో వచ్చిన సమస్య నిర్ణీత గడువులో పరిష్కరించడాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సర్వీస్ లెవల్ ప్రోగ్రెస్‌ను 90 శాతం అధిగమించాలి. కానీ, జీవీఎంసీలో 80 శాతం మాత్రమే ఉందంటే సకాలంలో స్పందించడం లేదని తెలుస్తోంది. దీనిపై కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించాలి.

ఫీడ్ బ్యాక్‌లో ప్రజా సహకారం అవసరం




ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములైతే తప్ప, మొదటి మూడు స్థానాల్లో నగరాన్ని నిలబెట్టలేం. త్వరలో జరగబోయే ఫీడ్ బ్యాక్‌లో నగరవాసులు కచ్చితంగా పాల్గొని, వారి ప్రశ్నలకు సానుకూల సమాధానాలు ఇస్తారని ఆశిస్తున్నాం. జీవీఎంసీ తరపున చేపట్టాల్సిన కార్యక్రమాలన్నీ నిబద్ధతతో నిర్వహిస్తున్నాం. గత రెండేళ్లలో అందించినట్లుగానే సహకారం అందిస్తే.. స్వచ్ఛ నగరంగా నంబర్ వన్ ఖాయమవుతుందని ఆశిస్తున్నాం.

– డా. హేమంత్‌కుమార్, జీవీఎంసీ సీఎంహెచ్‌వో

'ఫస్ట్' ఎఫెక్ట్

- వెలవెలబోయిన కేజీహెచ్
- ఖాళీగా దర్శనమిచ్చిన ఓపీ విభాగాలు
- రోగుల కోసం వైద్యుల నిరీక్షణ



జనరల్ మెడిసిన్ ఓపీ



ఎముకల విభాగ ఓపీ

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం): కొత్త సంవత్సరం మొదటి రోజే ఆస్పత్రికి ఏం వె ళ్తాం అనుకున్నారో ఏమో గానీ ఉత్తరాంధ్ర ఆరోగ్యప్రదాయిని కేజీహెచ్ సోమవారం వెలవెలబోయింది. సాధారణంగా సోమవారం వస్తే విపరీతమైన రద్దీతో కనిపించాల్సిన ఆస్పత్రిలోని ఓపీ విభాగాలన్నీ ఖాళీగా దర్శనం ఇచ్చాయి. తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చిన రోగులు తప్ప దాదా పు ఆస్పత్రి అంతా ఇదే పరిస్థితి. వైద్యులు విభాగాలకు వచ్చినా.. రోగులు పెద్ద సంఖ్యలో లేని కారణంగా ఖాళీగా కూర్చున్నారు. సోమవారం రద్దీగా కనిపించే నాడీ శస్త్రచికిత్సా ఓపీ, మధుమేహ ఓపీల వద్ద ఒక్క వ్యక్తీ కానరాలేదు. ఉదయం 9 గంట ల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మందులు ఇచ్చే ప్రాంతం రోగులతో, వారి సహాయకులతో నిండి ఆ విభాగంలో పనిచేసే వారికి ఊపిరి సలపనంత పని ఉం టుంది. జనవరి 1వ తేదీ పుణ్యమా అని వారు కాస్త ఊపిరి పీల్చుకునే వెసులు బాటు కలిగింది. నూతన సంవత్సర ప్రారంభంలో ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు చాలా మంది ఇష్టపడని విషయం తెలిసిందే. ఈరోజు అత్యవసరంగా చేయాల్సిన శస్త్ర చికిత్సలకు రోగులు అంగీకారం తెలిపారని, మిగిలినవారు వాయిదా వేశారని రోగుల సహాయకులు తెలిపారు.



ఖాళీగా ఉన్న మందుల కౌంటర్



ఖాళీగా ఉన్న నాడీ శస్త్ర చికిత్స ఓపీ



మధుమేహ ఓపీ

మంగళమారుతిగా యోగ సిద్ధాంజనేయుడు



మురళీనగర్ (విశాఖ ఉత్తర): నూతన సంవత్సరాగమనవేళ యోగసిద్ధాంజనేయుడు మంగళమారుతిగా దర్శనమిచ్చారు. సూర్యానగర్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆలయంలో స్వామికి నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తమలపాకులతో అర్చించారు. భక్తులు హనుమాన్ చాలీసా పఠించారు. ఆలయ ప్రధానార్చకుడు ఆరవిల్లి శ్రీకాంత్ పర్యవేక్షణలో పూజలు జరిగాయి. సాయంత్రం భీమార్జున గర్వభంగంపై అన్నపూర్ణ హరికథ వినిపించారు. వైభవ వెంకటేశ్వరస్వామి సోమవారం కూడా సర్వాంగ వజ్రకవచధారుడిగా భక్తులకు దర్శనమిచ్చారు.

నేడు కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణం): బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 0891-2711725, 2566514 నంబర్లలో సంప్రదించవచ్చు.

సందిట్లో సడేమియా.!

- డీఫారం భూముల్లో ఆగని నిర్మాణాలు
- కొమ్మాదిలో కోట్ల విలువైన భూములకు ఎసరు
- హెచ్చరిక బోర్డులు ఉన్నా యథేచ్ఛగా ఆక్రమణలు
- పట్టించుకోని రెవెన్యూ ఉన్నతాధికారులు



ఆక్రమణ భూమిలో వెంకట్‌నగర్ పేరుతో బోర్డు ఏర్పాటు


సర్వే నంబరు 159/3లో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు


డీఫారం భూముల్లో యథేచ్ఛగా సాగుతున్న నిర్మాణాలు

మధురవాడ(భీమిలి): సిట్(స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం) సమయం ముగియడం.. పండగ సీజన్ కావడం.. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణి వెరసి.. ఆక్రమణదారులకు కలిసొచ్చింది. సందిట్లో సడేమియా అన్న చందంగా భూఆక్రమణలకు పాల్పడుతున్నారు. వీరి భూదందాకు స్వచ్ఛభారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లు రక్షణ కవచంగా నిలిచాయి. విశాఖ రూరల్ మండలం జీవీఎంసీ 4వ వార్డు కొమ్మాది సర్వే నంబరు 159/3లోని 2.76 ఎకరాల ప్రభుత్వ భూమిలో సాగుతున్న కబ్జాలే నిదర్శనం.

ఈ భూమిని 1971లో ఉప్పాడ గురయ్య అనే వ్యక్తికి ప్రభుత్వం కేటాయించింది. వారి నుంచి మంతిన సీతమ్మ.. ఈమె నుంచి మహంతి గురునాథరావు తదితరులు కొనుగోలు చేశారు. ఇలా నిబంధనలకు విరుద్ధమైన పనులు కారణంగా ఎసైన్‌మెంట్ రద్దు చేశారు. తర్వాత వ్యవహారం కోర్టుకెక్కింది.

కొత్త కాలనీగా పేరు

తాజాగా మళ్లీ ఈ స్థలాల్లో నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రస్తుతం సుమారు ఎకరం స్థలంలో మరుగుదొడ్ల నిర్మాణం పేరుతో నిర్మాణాలు సాగుతున్నాయి. వీటిని అడ్డం పెట్టుకుని మరిన్ని కొత్త షెడ్ల నిర్మాణం, పాత వాటికి మరమ్మతులు చేస్తున్నారు. దీనికి వెంకట్‌నగర్ కాలనీగా పేరు పెట్టి బోర్డు కూడా ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేక పోవడం కింది స్థాయి సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్టు ఉంది. కొమ్మాదిలో మాస్టర్ ప్లాన్ రోడ్డుకు ఆనుకుని విలువైన స్థలంలో పది రోజులుగా అనధికార నిర్మాణాలు చేస్తుండగా.. నాలుగు రోజులు కిందట ఆర్ఐ వచ్చి పనులు ఆపాలని ఆదేశించి వెళ్లారు. రెండు రోజుల తర్వాత పనులు మళ్లీ జరుగుతుండగా వీఆర్వో వచ్చి ఇది డీఫారం భూమి అని పనులు ఆపాలని చెబుతూ చుట్టం చూపునకు వచ్చినట్టు వెనుదిరిగారు.

ఇది ప్రభుత్వ భూమి

సర్వే నంబరు.159/3లో ఉన్న 2.76 ఎకరాలూ ప్రభుత్వ భూమి. ఇక్కడ వ్యక్తిగత మరుగుదొడ్ల పేరుతో మరిన్ని నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిసి పరిశీలించడానికి వెళ్లాం. పనులు ఆపాలని చెప్పాం. విషయం తహసీల్దారు దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు చేపడతాం.

– యశస్విని, ఆర్ఐ, విశాఖ రూరల్ మండలం

జీపీఏ ద్వారా భూములు కొన్నాం

నాతో పాటు మరో 24 మంది జీపీఏ ద్వారా భూములు కొనుగోలు చేశాం. 1971లో ఉప్పాడ గురయ్య నుంచి మంతిన సీతమ్మ, ఆమె నుంచి మహంతి గురునాథరావు తదితరులతో పాటు మేము కూడా కొనుక్కున్నాం. 31 ఏళ్లుగా అనుభవంలో ఉన్నాం. మాకు ఇంటి పన్ను వంటి అన్ని హక్కులు ఉన్నాయి.

-శ్రీరామనేని వెంకట్,
ఈ భూమిలో నిర్మాణదారుల్లో ఒకరు

భూఆక్రమణదారు అరెస్టయినా ఆగని దందా

ఈ సర్వే నంబరులో గతేడాది ఏప్రిల్‌లో టీడీపీ నేతలు రూ.2 కోట్ల విలువ చేసే 25 సెంట్లు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేసేందుకు యత్నించారు. ఈ భూదందాను 'సాక్షి'వెలుగులోకి తెచ్చింది. దీనికి స్పందించి రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. తర్వాత ఆ టీడీపీ నేతకు చెందిన వ్యక్తులు ఈ బోర్డును తొలగించడం, మళ్లీ వార్త ప్రచురితం కావడంతో తెచ్చి పెట్టడం చకచకా జరిగిపోయాయి. తాజాగా రెండు నెలలు కిందట మళ్లీ బోర్డును తొలగించడంతో రెవెన్యు అధికారులు విచారణ జరిపారు. టీడీపీ 4వ వార్డు తాజా మాజీ అధ్యక్షుడు సన్యాసిరావు ప్రోద్బలంతో బోర్డును తొలగించారని తేలడంతో ఆయనను ఈ వ్యవహారంలో అరెస్ట్ కూడా చేశారు.

'పద్మ పూజిత'లో కొత్త సంవత్సర వేడుకలు


పద్మపూజిత ఫైనాన్స్‌లో కేక్ కట్ చేస్తున్న ఎండీ బసవరాజు తదితరులు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): నగరంలోని దొండపర్తి మెయిన్‌రోడ్డులో ఉన్న పద్మపూజిత ఫైనాన్స్ (క్రేజీవీల్స్)కి చెందిన అనుబంధ సంస్థ పవన్ సాయి ఫైనాన్స్ షోరూంలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. సిబ్బంది, వినియోగదారుల సమక్షంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.ఎస్.వి.పి.బసవరాజు కేక్ కట్ చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షి పండగ సంబరాలలో భాగంగా తమ షోరూంలో వాహనాల విక్రయాలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సిరి ఆటో ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, త్రినాథ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవుడి సన్నిధిలో ప్రముఖులు


మూడో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ప్రకాష్‌బాబును సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మురళీనగర్(విశాఖ ఉత్తర): కొత్త సంవత్సరం సందర్భంగా ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు. మూడో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ప్రకాష్‌బాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు. అలాగే 108 అన్నమాచార్య సంకీర్తలను ఆలపించి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన చాగంటి సూర్యసుందరి కూడా వైభవ వెంకన్న ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఉదయం 9 నుంచి సాయంత్రం 8 గంటల వరకు 108 కీర్తనలను ఆలపించి భక్తులకు మంత్రముగ్ధుల్ని చే శారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు శేషస్వామి, కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.బాలచెన్నయ్య, రామచంద్రరాజు, ఉపాధ్యక్షుడు వి.గోపి చిరంజీవి, కోశాధికారి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


చాగంటి సూర్యసుందరిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

3 రోజుల పాటు సురభి నాటక ప్రదర్శనలు

మునగపాక (యలమంచిలి) :పదేళ్ల తరువాత మునగపాకలో మూడురోజుల పాటు సురభి నాటక ప్రదర్శనలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మాజీమంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు సురభి నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. మునగపాక మెయిన్‌రోడ్డులోని పెంటకోట వెంకటరావుకు చెందిన స్థలంలో రాత్రి 7గంటల నుంచి ప్రదర్శనలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు రమణబాబు, అచ్చియ్యనాయుడు తెలిపారు. 2న శ్రీ కృష్ణలీలలు.3న పాతాళభైరవి,4న మాయాబజార్ నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. 2007లో మునగపాకలో గ్రామీణయువజన మందిరం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా వారం రోజులపాటు సురభినాటక ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. సరిగ్గా పది సంవత్సరాల తరువాత మునగపాకలో సురభి నాటక ప్రదర్శనలు జరగనుండడంతో కళాభిమానుల తరలిరానున్నారు. సురభి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 99మంది కళాకారులతో ఈ ప్రదర్శనలు జరగనున్నాయని నిర్వాహకులు చెప్పారు.

బాలికలూ.. అపరిచితులను నమ్మొద్దు

- అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సుల్తానా బేగం
- ప్రభుత్వ బాలికల గృహంలో దుస్తుల పంపిణీ


బాలికల గృహంలో బట్టలు అందజేస్తున్న ఏసీఎం మెజిస్ట్రేట్ సుల్తానా బేగం

ఆరిలోవ(విశాఖ తూర్పు): అపరిచితుల మాటలు నమ్మి మోసపోవద్దని అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సుల్తానా బేగం బాలికలకు సూచించారు. రూరల్ రెవెన్యూ కారాలయం సమీప ప్రభుత్వ బాలికల గృహంలో సోమవారం సాయంత్రం దాతల సహాయంతో దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు చేసిన నృత్యాలు, పాడిన పాటలు అలరించాయి. నగరానికి చెందిన మండ హైమాశాంతి, మణి, శేఖర్ బృందం సమకూర్చిన పట్టు లంగా, ఓని, జాకెట్లను ఇక్కడున్న 75 మంది బాలికలకు ముఖ్యఅతిథిగా సుల్తానా బేగం అందజేశారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికలు తెలివితేటలు పెంచుకోవడమే తనకు రక్షణగా నిలుస్తుందన్నారు. యువకులు అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే బాలికలు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ వెల్ఫేర్ కౌన్సిల్(సీడబ్ల్యూసీ) 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి ప్రకాష్‌బాబు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి దామోదర్, న్యాయవాదులు శ్రీనివాస్, వాసు, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ హుస్సేన్ పాల్గొన్నారు.

మధురవాడ - రామునాయుడు: 9010275754
పీఎంపాలెం-సత్యనారాయణ: 9505507672
పద్మనాభం-బంగారునాయుడు: 9640947827
కొమ్మాది-ఎంవీఎస్ బాపూజీ: 9666203555

న్యూ జోష్

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- శుభాకాంక్షలతో సందడి



వైఎస్సార్‌సీపీ భీమిలి సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వివిధ మండలాల, జీవీఎంసీ నాయకులు



మంత్రి గంటాకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, తదితరులు

తగరపువలస:

నూతన సంవత్సర సంబరాలు సోమవారం సంగివలసలోని వైఎస్సార్ సీపీ భీమిలి సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల నివాసంలోని పార్టీ కార్యాలయంలో వేడుకగా జరిగాయి. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన 66 పంచాయతీల నుంచే కాకుండా జీవీఎంసీ భీమిలి, మధురవాడ, అడవివరం, సాగర్‌నగర్, ఎండాడ నుంచి వందలాది మంది వైఎస్సార్‌సీపీ అభిమానులు తరలివచ్చి విజయనిర్మలకు శుభాకాంక్షలు తెలిపారు. వేదిక వద్ద ఆమె క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు. విజయనిర్మల మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కార్యకర్తలు, నాయకుల ప్రోత్సాహంతో ఉత్సాహంగా ముందుకు దూసుకుపోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ప్రజాభిమానంతో విజయవంతంగా పూర్తికావాలని కార్యకర్తలు నినదించారు. వేడుకల్లో చిట్టివలస ఇంటక్ అధ్యక్షుడు కాకర్లపూడి వరహాలరాజు, డీసీసీబీ ఉపాధ్యక్షుడు సుంకర గిరిబాబు, జీవీఎంసీ భీమిలి, 4, 6, 36, 72 వార్డుల అధ్యక్షులు అక్కరమాని వెంకటరావు, గాదె రోశిరెడ్డి, లొడగల రామ్మోహనరావు, అప్పారి గిరిబాబు, కొలుసు ఈశ్వరరావు, ఆనందపురం, పద్మనాభం మండలపార్టీ అధ్యక్షులు బంక సత్యం, కంటుబోతు రాంబాబు, భీమిలి పట్టణ ప్రధానకార్యదర్శి జీరు వెంకటరెడ్డి, యూత్ కార్యదర్శి బింగి కిరణ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గుడ్ల పోలిరెడ్డి, సరగడ రఘునాథరెడ్డి, అక్కరమాని మంగరాజు, ఉప్పాడ నాగేశ్వరరావు, మజ్జి వెంకటరావు, బోని బంగారునాయుడు, ఎరుసు అప్పలకొండ, అంజూరి అప్పారావు, కుంచా శివరామకృష్ణ, కోరాడ వెంకటరమణారావు, కోరాడ అప్పలస్వామి నాయుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు షిణగం అప్పలరాజు, బోని అప్పలనాయుడు,మహిళా అధ్యక్షులు జీరు సుజాత, ధర్మాల సుజాతరెడ్డి, ఎం.రాజేశ్వరి, విద్యార్థి విభాగం రాష్ట్రకార్యదర్శి ఆర్.ప్రభాకర్‌నాయుడు, భీమిలి అధ్యక్షుడు గరికిన వెంకట్, ఇల్లపు వెంకటరావు పాల్గొన్నారు.

ఆనందపురం : నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహ పూరితంగా సాగాయి. యువత కేరింతలతో ఆదివారం రాత్రి ఆనందపురం జంక్షన్ హోరెత్తింది. గ్రామాల్లో ఇళ్ల ముంగిట రంగులతో ముగ్గులు వేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. దేవాలయాల్లో పూజలు చేశారు.

వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, నాయకులు సంగివలసలోని ఆ పార్టీ భీమిలి నియోజక వర్గ సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల స్వగృహానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నగరంలో ఉన్న మంత్రి గంటా శ్రీనివాసరావు స్వగృహానికి వెళ్లి భీమిలి మార్కెట్ కమిటీ చైర్మెన్ కోరాడ నాగభూషణరావు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బంటుబిల్లి మణిశంకర నాయుడు, యర్ర రాము పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కాకర్లపూడి వరహాలరాజు, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, మాజీ ఎంపీపీ కోరాడ రాజబాబు, కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోరాడ లక్ష్మణరావుకు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుక

భీమునిపట్నం: ఇక్కడి మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుక ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మంత్రి గంటా శ్రీనివాసరావు కేక్‌కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి జరగబోయే జన్మభూమిని విజయవంతం చేయాలని కోరారు.

2018కి ఘన స్వాగతం

పద్మనాభం: మద్దిలో యూత్ నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు కంటుబోతు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మద్ది మాజీ ఎంపీటీసీ సభ్యుడు బి.శ్రీను, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు రాజు, రామునాయుడు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.పద్మ, జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు సోమవారం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కె.నగేష్ కుమార్, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఎ.గంగరాజు, పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ సిటీనగర్‌లో న్యూ ఇయర్ సందర్భంగా రెండురోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. అంబేడ్కర్ యూత్, భగత్‌సింగ్ యూత్ సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలకు ఐదు మండలాల నుంచి 36 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌కు భోగాపురం మండలం గుడివాడ నుంచి రెడ్‌స్టార్, భీమిలి మండలం కొత్త మూలకుద్దు జట్లు చేరుకున్నాయి. లైట్ ఫెయిల్ కారణంగా ఇరుజట్లను విన్నర్స్‌గా ప్రకటించారు. సరగడ చిట్టిబాబు, రవ్వ నరసింగరావు, వెంపాడ బాలు ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.

న్యూ ఇయర్ ఎఫెక్ట్

మధురవాడ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన ప్రజావాణికి స్పందన కరువైంది. నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు నిమగ్నమయ్యారు. సోమవారం మధురవాడ జోన్–1 జీవీఎంసీ కార్యాలయంలో కనీసం ఫిర్యాదులు అందలేదు.

ఆలయాలకు నూతన శోభ



షిర్డీ సాయిబాబా ఆలయంలో భక్తులు

తగరపువలస: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 2018 తమ జీవితాలలో వెలుగులు నింపాలని పలువురు తమ ఇష్టదైవాలకు ఆలయాల్లో అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

కిటకిటలాడిన ఆలయాలు

పీఎంపాలెం: ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సోమవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సుఖ సంతోషాలు ప్రసాదించాలని కోరుతూ గత్ర నామాలతో ప్రత్యేక అర్చనలు , పూజలు నిర్వహించారు. కారుషెడ్ శివాలయంలో రుద్రాభిషేకాలు చేశారు. బక్కన్నపాలెం రోడ్డులోని అంజనాద్రిపై వెలసిన శారదాంబ,శివాలయాలం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో పూజాధికాలు నిర్వహించారు.

'డీఎస్సీ ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించాలి'

ఎంవీపీకాలనీ: డీఎస్సీ రాత పరీక్షను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించాలని ఏపీ నిరుద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు లగుడు గోవిందరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. డీఎస్సీని ఆన్‌లైన్‌లో నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోందని, ఇటీవల మానవ వనరుల అభివృద్ధి శాఖ ఈ విషయాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రకటిందని పేర్కొన్నారు. అదే జరిగితే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. గతంలో గ్రూప్.2 ఆన్‌లైన్‌లో నిర్వహించడంతో ఆ అభ్యర్థులు ఇప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు.

విలువలతో కూడిన విద్యకు సార్థకత

సాగర్‌నగర్: దిగజారిపోతున్న విద్యావిధానాలను మెరుగుపర్చాల్సిన ఆవశ్యకత ఉందని మిసెస్ ఏవీఎన్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్. వెంకటరమణరావు అన్నారు. విశాలాక్షినగర్ దయాల్‌బాగ్ విద్యసంస్థ ప్రారంభించి 101 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో శిక్షా దివస్(ఎడ్యుకేషన్ డే)ని పురస్కరించుకొని దయాల్‌నగర్ డి.ఇ.ఐ స్టడీస్ సెంటర్‌లో పూర్వ, ప్రస్తుత విద్యార్థులతో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. విలువలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రంగోలి పోటీలకు ఆహ్వానం

పద్మనాభం: మండలంలోని మద్దిలో ఓం సాయి డాట్ కాం పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 7న రంగోలి పోటీలు నిర్వహించనున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ జి.విజయలక్ష్మి తెలిపారు. పోటీల్లో పాల్గొన దలిచిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అయితే సంప్రదాయ ముగ్గులే వేయాలని సూచించారు. సంక్రాంతి.. ఇతర పండగలను ప్రతిబింబించే విధంగా రంగవల్లులు వేయాలని ఆమె పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.3వేలు ఇవ్వనున్నట్టు ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 9491599109, 9866842952 నంబర్లలో సంప్రదించాలని విజయలక్ష్మి కోరారు.

కో-ఆపరేటివ్ బ్యాంకు క్యాలెండర్ అవిష్కరణ

పద్మనాభం:

మిందిలోని తన నివాసంలో పద్మనాభం కో–ఆపరేటివ్ క్యాలెండర్‌ను సోమవారం వైఎస్సార్ సీపీ అనకాపల్లి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందే విధంగా పాలక వర్గం కృషి చేయాలన్నారు. సబ్సిడీ ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించి అన్నదాతకు భరోసా ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు సుంకర గిరిబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కంటుబోతు రాంబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి అముజూరి అప్పారావు, మండల యుజవన విభాగం అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి కోంగ్రోతు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి ఉండబట్ల రాంబాబు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్, తదితరులు

బెల్లం కోసం ఎదురుచూపులు

చంద్రన్న కానుకలు →



బియ్యం, పంచదారతో సరి...

పంపిణీ కాని సంక్రాంతి కానుక

పెదవాల్తేరు (విశాఖతూర్పు): బెల్లం లేని కారణంగా జిల్లాలో సంక్రాంతి కానుక పంపిణీకి నోచుకోలేదు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అనకాపల్లి బెల్లం మార్కెట్‌ను విస్మరించడమే జాప్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇక్కడ నుంచి పలు రాష్ట్రాలకు బెల్లం ఎగుమతి అవుతున్నా పాలకులు బెల్లం సరఫరా బాధ్యతలను ఇతరులకు అప్పగించడం వల్ల కానుకలు పంపిణీకి నోచుకోలేదు.

ఇదీ పరిస్థితి

జనవరి ఒకటో తేదీ నుంచే చంద్రన్న సంక్రాతి కానుక అందజేస్తామని ప్రభుత్వం గతనెలలో ఎంతో ఆర్భాటంగా ప్రకటించింది. అయితే ఆ మాట తప్పింది. బెల్లం నిల్వలు తగినంతగా రానందునే సంక్రాంతి కానుక ఇవ్వలేదని పౌరసరఫరాలశాఖ అధికారులు చెబుతున్నారు. దేశంలోనే అతి రెండో పెద్ద బెల్లం మార్కెట్ అనకాపల్లిలో ఉంది. ఇంత ప్రసిద్ధిగాంచిన మార్కెట్‌ను కాదని ఇతర రాష్ట్రానికి చెందిన కంపెనీకి టెండర్ ఇచ్చినందునే తిప్పలు తప్పడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. టెండర్‌లో అత్యధిక వార్షిక టర్నోవర్‌విధించడం ద్వారా అనకాపల్లి బెల్లం మార్కెట్ టెండర్‌లో సైతం పాల్గొనలేని దుస్థితి కల్పించారని గతనెలలోనే 'సాక్షి' దినపత్రికలో కథనం ప్రచురితం కావడం తెలిసిందే.



రేషన్‌డిపోలో కార్డుదారుల తిప్పలు

కార్డు దారులకు తిప్పలు

బెల్లం లేని కారణంగా చంద్రన్న కానుకలో మిగిలిన సరుకులు ఉన్నా అందుకోలేని పరిస్థితి నెలకొంది. చాలా మంది కార్డుదారులు బియ్యం, పంచదార తీసుకుని కానుక కోసం మళ్లీ రావాలా అంటూ నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. రేషన్‌డిపోలకు చేరుకున్న పండగ కానుకల్లో బెల్లం తప్ప మిగిలిన సరుకులు ఉన్నాయి. బెల్లం వచ్చాక సరుకులు ఇస్తామని అధికారులు చెబుతున్నారు.

15 వరకు కానుక ఇస్తాం

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 90శాతం డిపోలకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశాం. కార్డుదారులు ఈ నెల 15 వరకు చంద్రన్నకానుక తీసుకోవచ్చు. ఆందోళన వద్దు. బెల్లం రాని కారణంగా కానుక పంపిణీ చేయలేదు.

– **సువార్తవాణి**, జిల్లా పౌరసరఫరాల అధికారిణి (రూరల్),విశాఖపట్నం

కాగా, తొలిరోజు రేషన్‌డిపోల్లో కార్డుదారులకు కేవలం బియ్యం, అరకిలో పంచదార మాత్రమే ఇచ్చారు. తొలిరోజు ఈపోస్‌విఎషన్లు స్లోగా పనిచేయడంతో కార్డుదారులు విసిగిపోయారు.

నాణ్యత లోపిస్తే 1100 ఫిర్యాదు చేయవచ్చు

గతేడాది పంపిణీ చేసిన సంక్రాంతి, క్రిస్మస్‌కానుకల్లో కొన్ని సరుకులు నాణ్యత లేదని ఆరోపణలు రావడం తెలిసిందే. ఇక బెల్లం పాకంలా కారిపోవడంతో చాలామంది పారేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ ఏడాది కానుకల్లో ఏవైనా సరుకుల నాణ్యత బాగోకుంటే ప్రజలు 1100 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని పౌరసరఫరాలశాఖ అధికారులు కోరుతున్నారు.



రేషన్‌డిపో వద్ద కార్డుదారుల పడిగాపులు

సీఎండీని కలిసిన విశ్రాంత ఉద్యోగులు

మల్కాపురం(విశాఖ పశ్చిమ): షిప్‌యార్డ్ విశ్రాంత ఉద్యోగులు సోమవారం సంస్థ సీఎండీ రియర్ అడ్మిరల్ ఎల్.వి.శరత్‌బాబును ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. తమకు రావాల్సిన బకాయిలు త్వరగా చెల్లించేలా చూడాలని సీఎండీని కోరినట్టు విశ్రాంత ఉద్యోగులు తెలిపారు. సీఎండీని కలిసిన వారిలో హిందుస్థాన్ షిప్‌యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బి.సత్యానందం, తుంపాల తాతారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



షిప్‌యార్డ్ సీఎండీ శరత్‌బాబుకు బొకే అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

స్పెషల్‌పార్టీ పోలీసుల కృషి భేష్

ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ

పెదవాల్తేరు(విశాఖతూర్పు): స్పెషల్‌పార్టీ పోలీసులు నిరంతరం ప్రశంసనీయమైన సేవలు అందిస్తున్నారని ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ కొనియాడారు. సోమవారం ఆయన కైలాసగిరి రిజర్వ్ మైదానంలో జిల్లా పోలీసులు, స్పెషల్‌పార్టీ పోలీసులు, ఆర్మ్‌డ్‌రిజర్వ్ పోలీసులు,మినిస్టీరియల్ సిబ్బంది, అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. పోలీసులు, ప్రజలందరికీ నూతన సంవత్సరంలో మంచి జరగాలని ఆకాంక్షించారు. గతేడాది జిల్లా పోలీసులంతా నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తెచ్చారని ప్రశంసించారు. నిరంతరం శ్రమిస్తూ, కఠిన వాతావరణంలో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన స్పెషల్‌పార్టీ పోలీసులకు స్పోర్ట్స్ షూలు అందజేశారు. ఏపీ పోలీసు అధికారుల సంఘం, జిల్లా పోలీసుశాఖ ముద్రించిన నూతన సంవత్సర డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు రూరల్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరించిన ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ తదితరులు

భెల్ కార్మికులకు పదోన్నతి పత్రాలు

అక్కిరెడ్డిపాలెం: భెల్ (హెచ్‌పీవీపీ) విశాఖపట్నం యూనిట్‌లో పదోన్నతి పొందిన 750 మంది కార్మికులకు సంబంధిత పత్రాలను అందజేశారు. సంస్థ ఈడీ జె.గోవిందస్వామి వీటిని సోమవారం అందజేసినట్లు సంస్థ గుర్తింపు సంఘం నాయకులు తెలిపారు. భెల్ పుట్టినరోజు వేడుకల్లోనే వీరికి పదోన్నతి పత్రాలు అందజేయడం సంతోషదాయకమన్నారు. గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు సంజీవరెడ్డి చొరవతోనే కార్మికులు కోల్పోయిన గ్రేడ్లు తిరిగి పొందగలిగారని యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఉరుకూటి బాబూరావు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



భెల్ ఈడీ గోవిందస్వామికి కృతజ్ఞతలు తెలుపుతున్న గుర్తింపు సంఘం నాయకులు

వృద్ధురాలి సజీవ దహనం

కశింకోట(అనకాపల్లి): మండలంలోని జమాదులపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు పూరిల్లు కాలిపోయి ఓ వృద్ధురాలు సజీవదహనమైంది. స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జమాదులపాలెంలోని బీసీ కాలనీలో కొండకు ఎగువ భాగంలో కరక రాజులమ్మ (75) తన కుమారుడు అప్పలనాయుడు, మనుమడు కృష్ణతో కలిసి చాలా కాలంగా పూరింటిలో నివాసం ఉంటోంది.కోడలు సుమారు 15 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పలనాయుడు మరో పెళ్లి చేసుకోలేదు. దీంతో కుమారుడు, మనువడికి ఆమె వంట చేసి పెడుతోంది. అప్పలనాయుడు కూలి పని చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. సోమవారం కుమారుడు,మనుమడు కూలి పనికి వెళ్లగా, రాజులమ్మ మాత్రమే ఇంట్లో ఉంది. సాయంత్రం ఆకస్మికంగా అగ్గి రాజుకుని మంటలు వ్యాపించి పూరిల్లు దగ్ధమైంది. చుట్టు పక్కల వారు సకాలంలో గమనించలేదు. కంటి చూపు సరిగ్గా లేని రాములమ్మ ప్రమాదం నుంచి బయటపడే అవకాశం లేక సజీవదహనమైంది. విషయం తెలుసుకుని వచ్చిన కుమారుడు తల్లిని రక్షించడానికి ప్రయతించినా ఫలితం లేకపోయింది. ఆమెపై సామాన్లు పెట్టుకునే బల్ల పడిపోయింది. దాని కింద మృతదేహం చిక్కుకొని బయటకు తీయడానికి వీలుకాని విధంగా ఉంది. ప్రమాదంలో పూరిలు, ఇంటిలో సామాన్లు కాలి బూడిదయ్యాయి.



బల్ల కింద చిక్కుకున్న వృద్ధురాలు కరక రాజులమ్మ మృతదేహం

రెండు గ్రామాల్లో విషాదం

విద్యుత్ షాక్‌తో ఒకరు, రోడ్డు ప్రమాదంలో మరొకరు మృతి

ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం రోజున అరకులోయ మండలంలో సీఎం దత్తత పంచాయతీ పెదలబుడు, చింతపల్లి మండలం బయలికించంగిలో విషాదం చోటుచేసుకుంది. ఈ రెండు గ్రామాల్లో విద్యుత్ షాక్‌తో ఒకరు, రోడ్డు ప్రమాదంలో మరొక గిరిజనుడు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి..



మోహన్‌రావు మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

అరకులోయ:

పెదలబుడు పంచాయతీ గరుడగుడ గ్రామంలో సోమవారం మోటార్ పంప్ స్వీచ్ ఆన్ చేస్తుండగా, విద్యుత్ షాక్‌కు గురై గ్రామానికి చెందిన వంతాల మోహనరావు (24) అనే గిరిజన యువకు డు అక్కడికక్కడే మృతిచెందాడు. గరుడగుడ గ్రా మంలో గత ఏడాది తాగునీటి పథకాన్ని నిర్మించారు. పంప్‌షెడ్‌ను గ్రామ సమీపంలో నిర్మించారు.ఆ కాంట్రాక్టర్ ఈ పథకాన్ని పెదలబుడు పంచాయతీకి అప్పగించకపోవడంతో,కాంట్రాక్టర్ సూచన మేరకు,ఈగ్రామానికి చెందిన వంతాల మోహనరావు ప్రతిరోజు ఉదయం పంప్‌షెడ్డు వద్దకు వెళ్లి, మోటార్‌ను ఆన్ చేస్తున్నాడు. సోమవారం కూడా యథావిధిగా మోహనరావు మోటారు ఆన్‌చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. మోహనరావుకు రెండేళ్ల క్రితం వివాహమైంది. అతనికి భార్య,ఓ పాప ఉన్నారు. భార్య,ఇతర కుటుంబ సభ్యులు మోహనరావు మృతదేహంపై పడి గుండెల విసేలా రోదించారు.

రూ.10 లక్షల చెల్లించాలి

ఈ సంఘటనకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు,కాంట్రాక్టర్ బాధ్యత వహించి మృతుని కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం,టీడీపీ నేతలు డిమాండ్ చేశారు.సీపీఎం నేతలు రామారావు,మంగ్లన్న, రామన్న,దయ,టీడీపీ నేతలు రఘునాథ్, దాసు సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు పూర్తయినప్పటికీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్ ఈ పథకాన్ని పంచాయతీకి అప్పగించలేదని, విద్యుత్ వైర్లు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈప్రమాదం జరిగిందన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ద్విచక్రవాహనం ఢీకొని గిరిజనుడి మృతి

గూడెంకొత్తవీధి(పాడేరు): ద్విచక్రవానం బలంగా ఢీకొ ని ఓ గిరిజనుడు మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన సోమవారం రాత్రి చింతపల్లి మండలం బయలికించంగి గ్రామ సమీపంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బయలికించంగి గ్రామానికి చెందిన సా గిన చిన్నయ్యపడాల్(55) నడుచుకుంటూ గ్రామానికి వెళుతుండగా, లోతుగెడ్డ నుంచి చింతపల్లికి వస్తున్న ఓ ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో చిన్నయ్య పడాల్ తలకు బలమైన గాయమైంది. సంఘటన స్థలంలోనే అతను మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన లోతుగెడ్డ గ్రామానికి చెందిన యువకుడికి గ్రామస్తులు దేహశుద్ధి చేసి, పోలీసులకు సమాచారం అందించారు.

విశాఖ సిటీ | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

జన్మభూమి..నెరవేరని హామీ

భూమి తనచుట్టూ తాను తిరుగుతుంది. అలాగే ఉంది టీడీపీ ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమం తీరు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలన్నది లక్ష్యం. ఏటా 11 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం, అర్జీలు స్వీకరించడం పరిపాటవుతోంది. మంగళవారం నుంచి ఇది మళ్లీ ప్రారంభమవుతోంది. గత జన్మభూమి దరఖాస్తులు పరిష్కారానికి నోచుకున్న దాఖలాలు లేవు. జన్మభూమి కమిటీల ఏర్పాటుతో తెలుగుతమ్ముళ్లకే పథకాలన్నీ దుక్కుతున్నాయి. వేలాది మంది అర్హులు ఏళ్ల తరబడి కార్డులు, పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రచార ఆర్భాటానికే ఈ కార్యక్రమం అన్నవాదన వ్యక్తమవుతోంది.



జన్మభూమి పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు):

- నేటి నుంచి కార్యక్రమం
- ప్రకటనల్లోనే పరిష్కారం
- గత దరఖాస్తులకు లేదు మోక్షం
- తెలుగు తమ్ముళ్లకే పథకాలు
- అర్హులకు దక్కని కార్డులు, పెన్షన్లు

గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతోంది. దీనిని నక్కపల్లిలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రారంభిస్తున్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులకే అతీగతీలేదు. ఇక ఇప్పుడు మళ్లీ ఇస్తే పరిష్కారానికి ఎంతకాలం పడుతుందో అంటూ దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు నమ్మి జనం పెద్ద ఎత్తున దరఖాస్తులు ఏటా సమర్పించుకుంటున్నారు. ఆధార్‌కార్డు, కోటాకార్డు, వయసు ధ్రువీకరణపత్రం, పెన్షన్ ఫారం, ఫొటోల కోసం ఒక్కొక్కరూ రూ.50 నుంచి రూ.100 వరకు ఖర్చు చేస్తున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ చేశాం ప్రభుత్వం అనుమతిస్తే మీకు మంజూరు చేస్తామంటూ అధికారులు చెబుతున్న మాటలు కార్యరూపం దాల్చడం లేదు. అరకొరగా మంజూరవుతున్నా..అవన్నీ జన్మభూమి కమిటీలు సిఫారసు చేసిన వారికే అన్న వాదన ఉంది.

ఆందోళనలో అధికారులు...

కార్యక్రమం నిర్వహణ (భోజనాలు, స్నాక్స్)కు జిల్లాకు రూ.కోటి మంజూరైంది. మండలానికి రూ.రెండు లక్షలు చొప్పున కేటాయిస్తున్నారు. ఇవి సరిపడే అవకాశం లేదని అధికారులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు టీడీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. లక్షలాది ఎకరాలకు సంబంధించిన భూరికార్డుల మాయం, జన్మభూమి కమిటీల అరాచకాలతో గ్రామల్లోకి వెళ్లడానికి అధికారులు జంకుతున్నారు. హౌసింగ్, మరుగుదొడ్ల నిర్మాణాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఉపాధిహామీ పనుల్లోనూ కొన్ని మండలాల్లో రూ.కోట్లు పక్కదారి పెట్టినట్టు ఫిర్యాదులున్నాయి. వీటన్నింటిపై ప్రజలు నిలదీసే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌సెల్, 1100 కైజాలలో వచ్చిన ఫిర్యాదులు జిల్లాలో సుమారు రెండు లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కరించకుండా గ్రామాల్లోకి వెళితే ప్రజల ఆగ్రహానికి గురికావడం ఖాయమని అధికారులు పేర్కొంటున్నారు. గత కార్యక్రమాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1500 చొప్పున రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరుకు అవకాశం కల్పించారు. ఇప్పుడు జిల్లా మొత్తంగా 10వేలు మాత్రమేనని ప్రభుత్వం నిబంధన విధించింది. రేషన్ కార్డుల కోసం సుమారు 37వేల మంది, పెన్షన్ల కోసం 39వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ జన్మభూమిలో వాటి గురించి ప్రజలు నిలదీసే అవకాశం ఉంది.



దరఖాస్తులతో 'ప్రజావాణి'లో బారులు తీరిన అర్జీదారులు (ఫైల్)

పోస్టర్ విడుదల..

జన్మభూమి–మా వూరు కార్యక్రమం పోస్టర్‌ను సోమవారం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లతో జన్మభూమి–మా వూరు కార్యక్రమ గురించి వీడియోకాన్ఫరెన్సులో చర్చించారు. కార్యక్రమంలో జేసీ సృజన పాల్గొన్నారు.

స్వరరంజని అధ్యక్షురాలిగా జవ్వాది లక్ష్మి

విశాఖ కల్చరల్:

స్వరరంజని లలిత సంగీత సాంస్కృతిక సంస్థకు కొత్త అధ్యక్షురాలుగా జవ్వాది లక్ష్మిని నియమించినట్టు సోమవారం నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆ సంస్థలో 11 ఏళ్ల పాటు అధ్యక్షురాలిగా వ్యవహరించిన సుసర్ల శేషమణిని గౌరవాధ్యక్షురాలిగా, ఉపాధ్యక్షురాలిగా ఉన్న జవ్వాదిని అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్టు నిర్వహకుడు కొసనా తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రచయిత్రి, గాయనీమణిగా జవ్వాది ప్రతి భ చాటుతున్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి వి.వి.కనక దుర్గ, కోశాధికారి ఎం.లక్ష్మిని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

మద్దిలపాలెం(విశాఖ తూర్పు):

ఇంటి బయట ముగ్గు వేస్తున్న ఓ మహిళ మెడలో నుంచి దుండగుడు బంగారం గొలుసు తెంచుకుపోయారు. ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం రాత్రి ఎంవీపీ కాలనీ సెక్టార్–5లో వై.సరోజిని అనే మహిళ ముగ్గు వేస్తుండగా వెనుక నుంచి బైక్‌పై గుర్తు తెలియని ఓ వ్యక్తి వచ్చి ఆమె మెడలో ఉన్న రెండు తులాల గొలుసు తెంచుకుని పరారైపోయాడు. ఆమె గట్టి కేకలు వేయడంతో కాలనీవాసులు బయటకు వచ్చి విషయం తెలుసుకున్నారు. అప్పటికే దుండగుడు అక్కడి నుంచి ఉడాయించాడు. సరోజిని ఫిర్యాదు మేరకు ఎంవీపీ నేర విభాగ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

జానపద నృత్య హేల





ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యాలు

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు):

జానపద, శాస్త్రీయ నృత్యాలు కట్టిపడేశాయి. పాశ్చాత్య నృత్యాలు ఉర్రూతలూగించాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 'అఖిల భారత డ్వాక్రా బజార్(సరస్)లో ఏర్పాటు చేసిన కళావేదికపై ఆదివారం ప్రదర్శించిన నృత్యాలు మంత్రముగ్ధులను చేస్తున్నాయి. విభిన్న రాష్ట్రాల సంస్కృతులు, నాట్య రీతులను ప్రస్ఫుటం చేస్తూ కార్యక్రమాలు జరిగాయి. పాశ్చాత్య, సిగీ గీతాలకు యువత చేసిన నృత్యాలు నగర వాసులను కట్టిపడేశాయి. సంగీతానికి అనుగుణంగా నర్తించి వీక్షకుల మనసులను దోచుకున్నారు. ఈ నెల 3వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



పాశ్చాత్య నృత్యం అదుర్స్

'ఆహా' అభినయం

- రక్తి కట్టించిన ఏకపాత్రాభినయ పోటీలు
- వైవిధ్య భరితం ఉత్తరాంధ్ర కళాకారుల నటవిన్యాసం



దుర్యోధనుడి పాత్రలోశివప్రసాద్



హరిశ్చంద్ర నాటకంలో విశ్వామిత్ర పాత్రలో శ్రీరామమూర్తి



విజేతలను అభినందిస్తున్న నిర్వాహకులు, అతిథులు

విశాఖ కల్చరల్: పౌరాణిక పద్యాలతో ఆ ఆడిటోరియం మార్మోగింది. ఏకపాత్రాభినయంతో కళాకారులు అలరించారు. ఉత్తరాంధ్ర పౌరాణిక పద్య కళాకారుల సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కళాభారతి ఆడిటోరియంలో ఆహ్వాన పౌరాణిక పద్యనాటక ఏకపాత్రాభినయ పోటీలు సోమవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 నుంచి రాత్రి 9గంటల వరకు 13 గంటల పాటు నిర్విరామంగా జరిగిన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కళాకారులు తమ అనుబంధ, సహాయ, సాంకేతిక నిపుణులతో హాజరయ్యారు. సంస్థ అధ్యక్షుడు బడే శ్రీరాములు, కార్యదర్శి వంకాయల మారుతీప్రసాద్, కోశాధికారి మెట్ట దామోదరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. న్యాయ నిర్ణేతలుగా గంట్రెడ్డి బలరామస్వామి, గంటా అప్పలనాయుడు, కిలారి లక్ష్మి వ్యవహరించారు. సుమారు 45మంది వివిధ పౌరాణిక నాటకాల్లోని రసవత్తర సన్నివేశాలను ఏకపాత్రాభినయంతో వేదికపై పండించారు. శ్రీకృష్ణ రాయభారంలో కృష్ణుడు, హరిశ్చంద్ర నాటకంలో నక్షత్రకుడు, హరిశ్చంద్రుడు, చంద్రమతి, యమసభలో దుర్యోధనుడు, రామాంజనేయ యుద్ధంలో యయా తి, గయోపాఖ్యానంలో కృష్ణుడు తదితర పాత్రలను ఆవిష్కరించారు. సాయంత్రం 4గంటల వరకు జరిగిన ఈ ప్రదర్శన అనంతరం భక్త అంబరీశ, శ్రీరామాంజనేయ యుద్ధం, గయోపాఖ్యానం తదితర పౌరాణిక పద్య నాటకాల్లోని యుద్ధ సన్నివేశాలు ప్రదర్శించి, అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

విజేతలు వీరే..

ప్రథమ బహుమతి : యయాతి పాత్రధారి డోకల చిరంజీవి, **ద్వితీయ బహుమతి :** శ్రీకృష్ణ రాయభారంలో శ్రీకృష్ణుడి పాత్రధారి మువ్వల వెంకటరమణ, **తృతీయ బహుమతి :** శ్రీరాముడి పాత్రధారి.. రాజాంకు చెందిన జామి జనార్దనరావు, **కన్సోలేషన్ బహుమతులు:** ధరణి శంకరాచారి(కాటిసీను), వండాన మహేష్ (అరణ్య సీను), మడక అప్పలనాయుడు (బృందావనం సీను), తవిటిరాజు(వారణాసి సీను), కుద్దిగాని భాస్కరరావు (నక్షత్రకుడు), పి.దిలీప్‌కుమార్ (విశ్వామిత్రుడు), అలగింజ సత్తిబాబు (నారదుడు), మెరక సత్యనారాయణ (అరణ్య సీను), సాయిశ్రీ (చంద్రమతి), సతీష్ (శ్రీరాముడు)

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers



1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida b) Echinodermata
c) Protozoa d) Arthropoda

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine

'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్
తెలుగు
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'స్వాతంత్య్రపు జెండా' గేయ రచయిత ఎవరు?
1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శంకరంబాడి సుందరాచార్య
4) గరిమెళ్ల సత్యనారాయణ

2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
1) కృష్ణపక్షం 2) ఊర్వశి
3) ప్రవాసం 4) రుద్రవీణ

3. 'జారిన గుండె' పాఠ్యభాగ రచయిత?
1) మధురాంతకం నరేంద్ర
2) మధురాంతకం రాజారాం
3) శాంతి నారాయణ
4) మధురాంతకం మహేంద్ర

4. 'జారిన గుండె' పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
1) నెల్లూరు 2) కడప
3) చిత్తూరు 4) గుంటూరు

5. సుమతి శతకకర్త ఎవరు?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచెన

6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) చంపకమాల 4) కందం

7. 'ఒరులేయవి యొనరించిన నరవర! యప్రియము తనమనంబునకగు తా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్' ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
1) బద్దెన 2) తిక్కన
3) వేమన 4) ఎర్రన

8. 'మ్రోగిన గంటలు' పాఠ్యభాగ రచయిత?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ

9. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల శంకరశాస్త్రి
2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
3) జంధ్యాల రామశాస్త్రి
4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

10. ఆరుద్ర అసలు పేరు?
1) భాగవతుల శంకరశాస్త్రి
2) భాగవతుల సదానంద శాస్త్రి
3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి

11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, గేయకావ్యం
2) గేయకావ్యం, పద కవిత్వం
3) గేయకావ్యం, వచన కవిత
4) వచన కావ్యం, పద్య కవిత

12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
1) డాక్టరేట్ 2) డి. లిట్.
3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద

13. 'కుసుమోపదేశం' పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) వానమామలై వరదాచార్యులు
3) కాళోజీ నారాయణ రావు
4) కరుణశ్రీ

14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
3) మధురకవి 4) పైవన్నీ

15. వానమామలై వరదాచార్యుల రచనలు 'పోతన చరిత్రం' 'రైతుబిడ్డ' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, బుర్రకథ
2) గేయకావ్యం, పద్యకావ్యం
3) వచన కావ్యం, బుర్రకథ
4) పద్యకావ్యం, హరికథ

16. 'గువ్వల చెన్న శతకం' పద్యాలు ఏ ఛందస్సుల్లో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ఉత్పలమాల 4) కందం

17. 'సుభాషిత రత్నావళి' శతక రచయిత?
1) ఎలకూచి బాలసరస్వతి
2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
4) వీరేశలింగం పంతులు

18. 'కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..' అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
1) వేమన 2) సుమతి
3) గువ్వల చెన్న శతకం
4) కుమారి శతకం

19. జాషువా రచించిన 'శిల్పి' పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
1) రెండో భాగం 2) మూడో భాగం
3) ఐదో భాగం 4) మొదటి భాగం

20. 'అతిథి మర్యాద' పాఠ్యభాగ రచయిత?
1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
3) స్మితశ్రీ 4) హితశ్రీ

21. ఉషశ్రీ పూర్తిపేరు?
1) చామర్తి కనకయ్య
2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

22. నరసింహ శతకకర్త ఎవరు?
1) మారద వెంకయ్య
2) శేషప్ప కవి
3) గోగులపాటి కూర్మనాథ కవి
4) ఉత్పల సత్యనారాయణాచార్యులు

23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) ఉత్పలమాల 2) చంపకమాల
3) సీసం 4) కందం

24. 'పత్రికాకోటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..' అని చెప్పిన శతకకర్త?
1) వేమన 2) బద్దెన
3) నార్ల వెంకటేశ్వరరావు
4) గువ్వల చెన్నడు

25. సభారంజన శతకకర్త ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) ఏలూరుపాటి అనంతరామయ్య
3) పక్కి వెంకట నరసయ్య
4) గుండవరపు లక్ష్మీనారాయణ

26. 'సభారంజక శతకం' ఏ ఛందస్సులో ఉంది?
1) తేటగీతి 2) కందం
3) ఆటవెలది 4) చంపకమాల

27. 'మిత్ర సాహస్రి' శతక కర్త?
1) మారద వెంకయ్య
2) కంచర్ల గోపన్న
3) నార్ల వెంకటేశ్వరరావు
4) కొండూరి వీర రాఘవాచార్యులు

28. 'మిత్ర సాహస్రి' శతకం ఏ ఛందస్సులో ఉంది?
1) కందం 2) ఉత్పలమాల
3) ఆటవెలది 4) సీసం

29. 'చదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..' ఈ పాదాలు ఏ శతకం లోనివి?
1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
3) సభారంజన శతకం
4) మిత్ర సాహస్రి శతకం

30. నండూరి సుబ్బారావు రచించిన 'హద్దులు-హద్దులు' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) కథానిక 2) నాటిక
3) నాటకం 4) గల్పిక

31. శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
3) మహా ప్రస్థానం 4) సిప్రాలి

32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
1) జయభేరి 2) ప్రతిజ్ఞ
3) నవ కవిత 4) దేశ చరిత్రలు

33. 'మానవుడే నా సంగీతం- మనుష్యుడే నా సంగీతం' అని పలికిన ఆధునిక కవి?
1) దాశరథి 2) సినారె
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

34. శ్రీశ్రీ 'చైతన్య స్రవంతి పద్ధతి'ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
1) రేడియో నాటికలు
2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
4) చరమరాత్రి కథలు

35. 'గులాబీ అత్తరు' కథానిక రచయిత ఎవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
2) వేలూరి శివరామశాస్త్రి
3) మాడపాటి హనుమంతరావు
4) మునిమాణిక్యం నరసింహారావు

36. 'ప్రకృతి ఒడిలో' పాఠ్యభాగ రచయిత?
1) ఎ.బి.కె. ప్రసాద్
2) నార్ల వెంకటేశ్వరరావు
3) కొడవటిగంటి కుటుంబరావు
4) నండూరి రామ్మోహనరావు

37. 'సందేశం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) దాశరథి 2) బోయి భీమన్న
3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి

38. 'కూలి నుంచి కళాప్రపూర్ణ వరకు' అనే స్వీయ చరిత్ర ఎవరిది?
1) బోయి భీమన్న
2) తుమ్మల సీతారామమూర్తి
3) ఎస్.టి. జ్ఞానానంద కవి
4) జాషువా

39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర

40. 'ఎందుకు పారేస్తా నాన్నా!' పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) మునిమాణిక్యం నరసింహారావు

41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
1) కుంకుడాకు 2) ఎంపు
3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ

42. 'కళింగ కథానికలు' సంపాదకులు ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) గెంటాడ గౌరినాయుడు

43. 'ప్రకటన' పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) గోరువంకలు 2) తిలక్ కథలు
3) అమృతం కురిసిన రాత్రి
4) తిలక్ నాటికలు

44. తిలక్ రచనలు 'అమృతం కురిసిన రాత్రి' 'సుశీల పెళ్లి' వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, కథానిక
2) వచన కవిత్వం, నాటిక
3) గేయకావ్యం, కథానిక
4) ఖండకావ్యం, నాటకం

45. తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
1) మూర్తిదేవీ పురస్కారం
2) కబీర్ సమ్మాన్ పురస్కారం
3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
4) జ్ఞానపీఠ్ పురస్కారం

46. 'ఆలోచనం' పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ

47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' పురస్కారం లభించింది?
1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
3) తిమిరంతో సమరం 4) పునర్నవం

48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
4) దాశరథి

49. 'కరపత్రం' పాఠ్యభాగ మూల రచయిత?
1) ఆచార్య జి. నాగయ్య
2) ఆచార్య గల్లా చలపతి
3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి

50. తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' ఏ కోవకు చెందిన కావ్యం?
1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం

51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
1) పాల్కురికి సోమనాథుడు
2) యథావాక్కుల అన్నమయ్య
3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య

52. 'రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంగ పరోత్తుంగ' అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం

53. 'రామదాసు'గా పేరొందిన శతకకర్త?
1) మారద వెంకయ్య
2) యథావాక్కుల అన్నమయ్య
3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
4) కంచర్ల గోపన్న

54. రాజశేఖర శతకకర్త ఎవరు?
1) బమ్మెర పోతన 2) ధూర్జటి
3) సత్యవోలు సుందర కవి
4) అయ్యలరాజు రామభద్రుడు

55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
1) కూచిమంచి తిమ్మకవి
2) పోతన 3) పాల్కురికి సోమన
4) ధూర్జటి

56. 'గాజుం బూస యనర్ఘ రత్నముగునా? కాకంబు రాయంచ యౌనా?' అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం

57. 'ఆడిన మాట' పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) భోజరాజీయం 3) శివతాండవం
4) ఆంధ్రావళి

58. అనంతామాత్యుడు రచించిన 'భోజరాజీయం' 'రసార్ణవం' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
1) కథాకావ్యం, ఛందోగ్రంథం
2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
4) గేయకావ్యం, ఛందోగ్రంథం

59. 'స్వభాష' పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) సాక్షి వ్యాసాలు - రెండో సంపుటి
2) సాక్షి వ్యాసాలు - మూడో సంపుటి
3) సాక్షి వ్యాసాలు - మొదటి సంపుటి
4) సాక్షి వ్యాసాలు - నాలుగో సంపుటి

60. పానుగంటి రచించిన 'సారంగ ధర', 'సాక్షి' వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018


దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే 'క్లాట్ - 2018' (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

వివరాలు..
- అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు
అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు
అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి


రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈశ్వరమ్మ ఇంట లక్ష్మీ కళ



9వ లక్కీడ్రా తీసిన ఎనిమిదో రూ.లక్ష విజేత లక్ష్మి, తదితరులు

- సాక్షి పండగ సంబరాల్లో రూ.లక్ష విజేత
- ఘనంగా తొమ్మిదో డ్రా

పెదవాల్తేరు (విశాఖతూర్పు): సాక్షి మీడియా గ్రూపు సమర్పణలో జరుగుతున్న సాక్షి పండగ సంబరాలు 9వ లక్కీడ్రా కార్యక్రమం సోమవారం రామాటాకీస్ రోడ్డులో గల భూమాత రియల్ఎస్టేట్స్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. 8వ డ్రా రూ.లక్ష విజేత డి.ఎస్.లక్ష్మి లక్కీడ్రా తీశారు. ఏఎన్ఆర్‌షాపింగ్ మాల్‌లో ఆదివారం షాపింగ్ చేసిన ఎస్.ఈశ్వరమ్మ (కూపన్ నంబర్ -017415) రూ.లక్ష విజేతగా నిలిచారు. అనంతరం భూమాత రియల్ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్ తాళ్లూరి శివాజీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిరణ్ తదిరులు కన్సొలేషన్ బహుమతులకు డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ఎంటర్‌టైన్‌మెంట్ పార్ట్‌నర్ వీటీం అధినేత వీరుమామ యాంకరింగ్‌తో అలరించారు. ఈ కార్యక్రమంలో సాక్షి దినపత్రిక రీజనల్ మేనేజర్ (యాడ్స్) సి.అరుణ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ గోపీకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గాజువాక వైభవ్ జ్యుయలర్స్‌లో నేటి డ్రా

సాక్షి పండగ సంబరాలలో భాగంగా పదో డ్రా కార్యక్రమం గాజువాకలోని వైభవ్ జ్యుయలర్స్ షోరూంలో మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు జరుగుతుంది. ఈ సందర్భంగా రూ.లక్ష విజేతతో పాటుగా, ఆరు కన్సొలేషన్ బహుమతులకు కూడా లక్కీడ్రా తీస్తారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు

1.ఐ.శ్రీనివాస్-ఏఎన్ఆర్‌షాపింగ్ మాల్
2.రాజేంద్రదొర-లక్కీషాపింగ్‌మాల్
3.సత్య-సెల్‌పాయింట్
4.హర్షిత-కళామందిర్
5.కిరణ్-వైభవ్ జ్యుయలర్స్
6.గణేష్-ఏఎన్ఆర్ షాపింగ్‌మాల్

చాలా ఆనందంగా ఉంది



సాక్షి సంబరాలలో రూ.లక్ష బహుమతి గెలుచుకున్నానని చెప్పడంతో చాలా సంతోషం కలిగింది. లక్కీడ్రాలో బహుమతి రావడం ఇదే తొలిసారి. వరుణ్‌మారుతిలో కారు కొనుగోలు చేశాను. సాక్షి సంబరాలతో వినియోగదారులకు ముందే పండగ సంబరాలు వచ్చేశాయి.

–డి.ఎస్.లక్ష్మి,
టీచర్, పెందుర్తి

సాక్షితో ఆరేళ్ల అనుబంధం



సాక్షి పండగ సంబరాలలో ఆరు సంవత్సరాలుగా అనుబంధంగా ఉన్నాం. పండగ సంబరాలు నిర్వహిస్తున్న సాక్షి మీడియా గ్రూప్‌నకు అభినందనలు. పండగ సంబరాలలో భాగస్వామిగా ఉన్నందుకు చాలా ఆనందంగా ఉంది. వినియోగదారులకు బహుమతులు ఇవ్వడమనే కాన్సెప్ట్ చాలా బాగుంది.

–పూర్ణచంద్రరావు,
మేనేజింగ్‌డైరెక్టర్, భూమాత రియల్ ఎస్టేట్స్, విశాఖపట్నం.

సాక్షి మైత్రి మహిళ

హోమ్‌నీడ్స్ తయారీలో శిక్షణ

అల్లిపురం(విశాఖ దక్షిణ)

సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో హోమ్‌నీడ్స్ తయారీలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణలో అందించే కార్యక్రమాలు

- క్యాండిల్ తయారీ,
- గమ్ తయారీ,
- లిప్‌బామ్ తయారీ,
- హెయిర్ ఆయిల్ తయారీ,
- ఫేస్ క్రీమ్ తయారీ,
- వుడెన్ కర్టయిన్స్, డోర్‌మేట్స్, ఫ్లవర్‌వాసెస్, డెకరేషన్ వస్తువులు తయారీ,
- షాంపూ, పెయిన్‌బామ్ తయారీ

రిజిస్ట్రేషన్ తేదీలు : డిసెంబర్ 30, 2017 నుంచి జనవరి 3, 2018 వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు

శిక్షణా తేదీలు

జనవరి 4, 2018 నుంచి జనవరి 10, 2018 వరకు (ఆరు రోజులు)
ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు

ఫీజు వివరాలు: వెయ్యి రూపాయలు

రిజిస్ట్రేషన్, శిక్షణా స్థలం : జమున శ్రీ బ్యూటీ పార్లర్, విరాట్‌నగర్, నియర్ హనుమాన్ టెంపుల్, ప్రహ్లాదపురం, విశాఖపట్నం, వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 9666283534, 9885652467

గమనిక: కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేయబడును.

ఇంటర్ వర్సిటీ క్రీడా పోటీలకు ఏఎంసీ విద్యార్థుల ఎంపిక

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థులు ఎంపికయ్యారని ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్ తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ తరపున వీరంతా ఈ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకూ విశాఖ గీతం యూనివర్సిటీలో నిర్వహించనున్నలీ పోటీల్లో టెన్నిస్(మహిళలు)కు ఎం.సత్యదీప్య, ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో జనవరి 3 నుంచి 15వ తేదీ వరకూ నిర్వహించనున్న క్రికెట్‌కు ఎస్.షణ్ముఖ్ ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను తన చాంబర్‌లో ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రిన్సిపాల్(అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ టి.పద్మావతి, వైస్ ప్రెసిడెంట్(స్పోర్ట్స్) డాక్టర్ సి.జయరాజ్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎన్.పాత్రుడు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్, తదితరులు

మహిళా టెన్నిస్ జట్ల ఎంపిక

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు): గీతం వేదికగా విశాఖలో మంగళవారం నుంచి నిర్వహించే దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ పోటీలలో పాల్గొనే ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్, గీతం జట్లను ఎంపిక చేసినట్టు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె. రామకృష్ణారావు గీతం డెంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. గంగాధర ప్రసాద్ తెలిపారు. జట్టు కెప్టెన్‌గా ఐ. శ్వేత వ్యవహరిస్తారని, సభ్యులుగా ఎం. సత్య డీపై, కేజేసీ ఎల్. స్వరూపా, ఎ.సంధ్యశ్రీ ఉంటారని పేర్కొన్నారు. జట్టు ప్రారంభ పోటీల్లో త్రివేంద్రం ఏపీజే ఎకే టెక్ వర్శిటీ విద్యార్థినుల జట్టుతో తలబడుతుందని స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి తెలిపారు. జట్టు మేనేజర్‌గా ఆంధ్రామెడికల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ పాత్రుడు వ్యవహరిస్తారు.

గీతంజట్టులో...: ప్రజ్ఞ, సాయిరాశి, ఎం. అలేఖ్య. గీతం జట్టు కర్ణాటక న్యాయకశాశాల జట్టుతో తలబడుతుంది.



గీతంవర్సిటీ మహిళ టెన్నిస్ జట్టుతో నిర్వాహకులు

ప్రభాస్ చిత్రానికి సంగీతం

అప్పన్నను దర్శించుకున్న మ్యూజిక్ డైరెక్టర్ థమన్



అప్పన్న ఆలయం వద్ద థమన్

సింహాచలం(పెందుర్తి): శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని సోమవారం సినీ సంగీత దర్శకుడు తమన్ దర్శించుకున్నారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని అంతరాలయంలో అష్టోత్తరం పూజ నిర్వహించారు. అంతరాలయంలో అష్టోత్తరంపూజ నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక విలేకర్లతో తమన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 64 సినిమాలకు సంగీతాన్ని అందించానన్నారు. అనుష్కతో దర్శకుడు జి.అశోక్ తీసిన భాగమతి చిత్రానికి సంగీతాన్ని అందించానన్నారు. ఈనెలలోనే ఈచిత్రం విడుదల అవుతోందని తెలిపారు. అలాగే తమళ్‌లో స్కెచ్ అనే చిత్రానికి, ఫిబ్రవరిలో విడుదలవుతున్న దర్శకుడు వి.వి.వినాయక్ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నాన్నారు. వరుణ్‌తేజ్ హీరోగా త్వరలో తెరకెక్కనున్న తొలిప్రేమ చిత్రానికి, అలాగే ప్రభాస్, రవితేజ చిత్రాలకు సంగీతాన్ని అందిస్తున్నానని తెలిపారు.

సాక్షి పండుగ సంబరాలు 01-01-2018న జరిగిన డ్రా విజేతలు

స్థలం : భూమాత రియల్ ఎస్టేట్స్, రామాటాకీస్ జం॥
(తేది : 01-01-2018)

బహుమతి	కూపన్‌నెం.	విజేత పేరు	కొనుగోలు చేసిన షోరూం
మొదటి రూ॥ లక్ష విజేత	017415	S. Eswaramma	ANR Shopping Mall
కన్సొలేషన్ బహుమతులు			
మొదటి బహుమతి	006512	I. Srinivasu	Lucky Retail Stores
రెండవ బహుమతి	051021	Rajendra Dora	Lucky Retail Stores
మూడవ బహుమతి	052532	Satya	Cellpoint
నాల్గవ బహుమతి	038966	Harshitha	Sree Kala Mandir
ఐదవ బహుమతి	011828	Kiran	Vaibhav Jewellers
ఆరవ బహుమతి	029722	Ganesh	ANR Shopping Mall

డ్రా వివరాలకు సంప్రదించండి : 9912220762



కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



‘ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..’ అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



‘అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోళ్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..’ అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు




‘సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు’ అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు

ప్రజా సంకల్ప యాత్ర



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..




అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి